సూర్య దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 23 జనవరి 2024 : పేజీలు 15


## వైసీపీని గద్దెదించే శక్తి షర్మిలకు లేదు

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీని గద్దెదించేశక్తి షర్మిలకు ఎంతమాత్రంలేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలో జరిగిన అభివృద్ధి షర్మిలకు కనిపీయకపోవడం బాధాకరమన్నారు. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్పార్టీ అధ్యక్షురాలు షర్మిల వైసీపీ పనితీరు, ముఖ్యమంత్రి గురించి మాట్లాడిన మాటలు కేవలం రాజకీయ స్వార్ధంకోసం చేసిన వ్యాఖ్యలే అని వివరించారు. విద్యా, అభివృద్ధి జరగలేదు అన్న షర్మిలకు అభివృద్ధి కనిపించలేదా, రాజకీయ వివక్ష లేకుండా లబ్ధిదారులకు డబ్బులు జమచేసింది తెలియలేదా, నాడు నేడు మన బడి క్రింద సమూలమైన మార్పులు, 24 వేల కోట్ల రూపాయల డ్వాక్రా రుణాల వడ్డీ రుణాలు మాఫీ, వ్యవసాయం

మిగతా 2లో

### కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు


4 వ

### తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభ్యున్నతి


3 వ

### పాలెం కొండలో భారీ నాటు సారా డంప్..


2 వ

# రాజకీయ పార్టీలపైన 'గుర్రు'మంటున్న ముస్లింలు

రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడంలో, మద్యపానం నిషేధించడంలో, మహిళలకు రక్షణ కల్పించడంలో వైయస్సార్సిపి, టిడిపి, దొందుదొందే అన్న భావన ప్రజలలో ఉంది.రాజకీయ రంగంలో ఎదగాలన్న ముస్లిం మైనార్టీల ఆశలన్నీ నిరాశలుగానే మిగిలిపోయాయి. మైనార్టీలను ప్రోత్సహించడంలో ఆరెండు పార్టీలు పూర్తిగా విఫలమ య్యాయని స్థానికులు అనుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రం రాయ చోటిలో ఎక్కువశాతం ఉన్నముస్లింలు గెలుపోటములను ప్రభావితం చేసేవిధంగా ఉన్నారన్నది నిజం.అత్యధిక ముస్లిం మైనార్టీలు ఉన్న రాయచోటి పట్టణంలో ముస్లిం మైనార్టీలకు విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా బాగా వెనుకబడి ఉన్నారని లెక్కలేతేట తెల్లం చేస్తున్నాయి. ముస్లింలకు జనాభా ప్రతిపాదికన రాజకీయంగా అవకా శాలు లేకపోవడం బాధాకర మైనప్పటికీ, తమలో దాగిఉన్న కోపాన్ని, పౌరుషాన్ని, ఎవరికి చెప్పుకోలేక దిగమింగుకుంటున్నారు. అత్యధిక ముస్లిం జనాభా గల మైనార్టీలకు అసెంబ్లీ టికెట్ కేటాయించక పోవడంతోరాష్ట్ర, జాతీయ, రాజకీయ పార్టీల పైన గుర్రు మంటున్నారు ముస్లిం మైనార్టీలు. వైసీపీ, టిడిపి, రాష్ట్ర అధిష్టానం పైన అసంతృప్తి వ్యక్తం చేస్తూ మండిపడుతున్నారు. సంవత్సరాలు కాలగర్భంలో కలిసి, కరిగి పోతున్నా ఒక్క ముస్లిం మైనార్టీ నాయకులను టికెట్ ఇచ్చి



రాజకీయపరంగా ప్రోత్సహించాలన్న ఆలోచన రాష్ట్ర నాయకులలో లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ, రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుంచి ఒక ముస్లింమైనార్టీ నాయకులను పోటీచేయించి గెలిపించుకోవాలన్న కసి పట్టుదలతో ఉన్నట్లు పలువురు పట్టణప్రజలు అనుకుంటున్నారు. సత్తా ఉన్న ముస్లిం మైనార్టీ నాయకునికి జాతీయ కాంగ్రెస్ పార్టీ బిఫారమ్మిచ్చిన, మైనార్టీ నాయకున్ని గెలిపించుకోవాలన్న ఆలోచనలో వివిధ పార్టీలకు చెందిన ముస్లిం ముఖ్య నేతల మంతనాలు సాగుతున్నాయి. ఏ పార్టీకి చెందిన టికెట్ రాకపోయినా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయించి కోట్లు ఖర్చు పెట్టకపోయినా ప్రజల ఓట్లు వచ్చే విధంగా ఈ రాయచోటి అసెంబ్లీ రాజకీయ చదరంగానికి ఓ ప్రముఖ వ్యక్తి ఎన్నికల మూల కథ,స్క్రీన్, ప్లే, డైరెక్షన్ తో కూడిన స్క్రిప్ట్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి, టిడిపి, కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థుల పేర్లు ప్రకటించిన వెంటనే రాయచోటి అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎవరు? అన్నది మీడియా ముందుకు రాబోతున్నాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలు వైయస్ షర్మిల, అయాపార్టీల రాష్ట్ర నాయకులు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం రాయచోటి లో పార్టీ టికెట్ కేటాయించడంలో తగు శ్రద్ధ వహించి ముస్లిం మైనార్టీలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష,**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

## ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి - అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవం**

**వేంపల్లె/గండిక్షేత్రం మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతనపాలక మండలి సభ్యులు, ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హజరై తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గండి దేవస్థానం అభివృద్ధి కోసం రూ.14 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే ఎన్నోదశాబ్దాల కాలంనాటి భక్తుల ఆకాంక్ష మేరకు నిత్యాన్నదాన పథకాన్ని గండిక్షేత్రంలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గండి దేవస్థానం అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని, దర్శనానికి వచ్చే భక్తులకు వసతి

మిగతా 2లో



## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి**

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ నెల 26న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 75వ భారతగణ తంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించి విజయ వంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈనెల 26న స్థానిక పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధశాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతా యుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికారులకు కేటాయించిన విధులు సమన్వ యంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్నుకూడా ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్ పెరేడ్

మిగతా 2లో

## ఆలయాలను సందర్శించిన ఆదినారాయణ రెడ్డి



**జమ్మలమడుగు అర్బన్ మేజర్ న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న దేవాలయం అంబ భవాని దేవాలయం రామాలయం లతోపాటు మైలవరం ముద్దనూరు కొండాపురం మండలాలలోని రామాలయాలను సోమవారం ఏపీ బీజేపీ ఉపాధ్యక్షులు శ్రీ ఆదినారాయణ రెడ్డి వారి బృందం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు రామరాజ్యం రావాలంటే రాముడి పలానా లాంటి పాలన మనకు ముఖ్యమన్నారు అదే మన లక్ష్యం అన్నారు. బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు పలువురు నాయకులు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పాత బస్టాండ్ పెద్ద బజార్ తదితర ప్రాంతాలలో ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం ప్రజలు వీక్షించేందుకు పలువురు నాయకులు తోడ్పాటు ఇచ్చారు.

## అంటరానితనంతోనే హిందూ మతానికి దళితులు దూరం చేస్తున్నారు

**- దండు వీరయ్య మాదిగ**



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరు గ్రామంలో గల ఇందిరా కాలనీ దళితవాడలోని శ్రీరామ దేవాలయంలో సోమవారం జరిగిన పూజా కార్యక్రమానికి హాజరైన దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ నేడు భారతదేశంలో అయోధ్య నగరంలో అత్యంత వైభవంగా దేశ విదేశాల నుండి బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి లక్షలాదిగా పాల్గొనటం గర్వకారణం. ఈ విగ్రహ ప్రతిష్ట సమాజంలోని అన్ని వర్గాల తో పాటు దళితులను కూడా సమాన గౌరవంగా చూడకపోవటంతోనే గత కొన్ని దశాబ్దాలుగా దళితులు హిందూ మతానికి అగ్రవర్ణాల వారు గ్రామాలలో దేవాలయాలలో దళితులకు ప్రవేశం కల్పించకపోవడంతో ఇతర మతాల వాళ్లను ఆశ్రయిస్తున్నారు అని చిలమకూరు ఇందిరా కాలనీలో జరిగిన శ్రీ రామాలయం పూజా కార్యక్రమానికి దండు వీరయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాంబవంతుడు దేవతల సరసన నిత్యం తిరిగిన మహోన్నత శక్తి సామర్థ్యాలు కలిగిన వారు ఆది జాంబవంతుడని, నాలుగు యుగాలుగా జీవించి అందరి ఆదర్శవంతుడు కనుక ఒంటిమిట్టలో 108 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించి ఆ ప్రాంతాన్ని పర్యటకకేంద్రంగా ఏర్పాటు చేయాలని, కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి విలేకరుల సమావేశంలో కోరారు. ఇందులో భాగంగా మృకండు ఆశ్రమానికి ఆశ్రయానికి నైరుతి దిశగా ఉన్న ఏకశృంగా శ్రీరామ్ పర్వతం ఆశ్రమానికి 100 కోట్లు కేంద్రం మంజూరు చేయాలని, శ్రీరామ అయోధ్య తీర్థ ట్రస్టు ద్వారా, మాదిగ నివాస ప్రాంతంలో రాముల నిర్మాణం తో పాటు శ్రీఆది జాంబవంతుడు, సంత్ గురు రవిదాస్ ఆలయ నిర్మాణము 50 లక్షల రూపాయలతో దేవాలయాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యర్రగుంట్ల చెందిన అధ్యాపకురాలికి యంగ్ సైంటిస్ట్ అవార్డు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఈ నెల 19 నుండి 21 తేదీలలో ఒరిస్సాలోని కటక్ లోని ఎన్ ఆర్ఆర్ ఐ లో జరిగినటువంటి 6వ అంతర్జాతీయ అగ్రికల్చర్ సదస్సు నందు దాదాపు 300 మంది వివిధ దేశాల సైంటిస్టులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సదాశివరెడ్డి పెద్ద కుమార్తె అయిన డాక్టర్ శిరిగిరెడ్డి శివజ్యోతి మెదడుకు సంబంధించిన జబ్బులు రక్త పరాన్న జీవులు అనే అంశంపై యంగ్ సైంటిస్ట్ అవార్డును డైరెక్టర్ ఆఫ్ అండ్ ఎన్ఆర్ఆర్ఐ డాక్టర్ ఏకేనాయక్ చేతుల మీదుగా ఈఅవార్డు అందుకున్నారు. ఈమె ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని గోపవరం పశువైద్య కళాశాలలో విభాగాధిపతిగా పనిచేస్తున్న శివ జ్యోతి అవార్డు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి తన భర్త ప్రొఫెసర్ సలహాలు సూచనలు అందించారన్నారు. ప్రస్తుతం గేదెలలో రక్తపరాన్న జీవుల వల్ల కొత్త లక్షణాలు వస్తున్నాయని వాటిని తొలి తగత్తిన గుర్తిస్తే జబ్బుకు తగిన చికిత్స సులభతరం అవుతుందని వివరించారు. అనంతరం డాక్టర్ శివ జ్యోతి కి పలువురు అభినందనలు తెలిపారు.



## వైసీపీని గద్దెదించే శక్తి షర్మిలకు లేదు

**(మొదటి పేజీ తరువాయి)** కోసం ఇంటిగ్రేటెడ్ లాబ్‌ల ఏర్పాటు కనిపీయలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధితో పాటు ప్రాంతీయ పార్టీలకు అహంకార వస్తుందిఅని షర్మిల అన్నారని, రాష్ట్ర ప్రయోజనాలు ప్రాంతీయ పార్టీలతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాను ఎవరో వదిలిన బాణాన్ని కాదు అని షర్మిల అన్నారని, నాడు తాను జగన్ సంధించిన బాణాన్ని అని అన్న నీవు జగన్ అన్న దగ్గర ఉన్నంతవరకు బానానివి, ఇప్పుడు రాహుల్ గాంధీ, సోనియా ఆడిన రాజకీయ ఆటలో పావుగా మారవని విమర్శించారు. రాష్ట్రంలో ఏ మాత్రం లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాజకీయ పార్టీ గా తెలంగాణాలో ఉనికి కోల్పోయిన షర్మిల తాను జగన్ ను గద్దె దించటం అనటం హాస్యాస్పదంగా వుందన్నారు. వైసీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రానుందని, వైసీపీనీ గద్దె దించే శక్తి షర్మిలకు ఎంతమాత్రం లేదన్నారు. ఇప్పటి నుండి షర్మిలను రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా తాము చూడటం లేదని, సోనియా పెంపుడు కూతురు షర్మిల అన్నారు. తమనుండి ఏ సమాధానం అయినా మర్యాదపూర్వకంగానే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసమే ప్రజా దర్బార్

**-రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగన్ సీఎం కావాలి**

**-ఎంపీ అవినాష్ రెడ్డి**

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని ఆయన అభివృద్ధి పథకాలే మళ్లీ ఆయన నుముఖ్యమంత్రి చేస్తాయని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసము వద్దకు వచ్చిన ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి జగన్ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై



ఉందన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన, ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా ఉన్నారన్నారు. 175 175 స్థానాలు గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. అంతకుముందుగా ఆయన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరింప జేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఆయనకు అర్జీలను అందజేశారు.

## ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి





**(మొదటి పేజీ తరువాయి)**సౌకర్యాలను మెరుగు పరిచేందుకు టూరిజం డెవలప్‌మెంట్ చేస్తామ న్నారు. నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు బాధ్యతగా పనిచేసి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. వైకాపా తరుపున ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి రూ. 18 లక్షలు నిత్యాన్నదాన పథకానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట వైకాపా ఇంఛార్జీ వైఎస్ కొండారెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, గండి దేవస్థానం ఇఓ ముకుందరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు బి.చక్రపాణిరెడ్డి, తదితర ఛైర్మన్, ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, సీఐ గోవింద్ రెడ్డి, ఎస్సై రంగరావు, బలిజ సంఘం నాయకులు, వైకాపా శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పాలెం కొండలో భారీ నాటు సారా డంప్..

**-బట్టీలు, తుమ్మచెక్క ఊటని సీజ్ చేశారు..**

**-రూ.10 లక్షల సారా, నల్లబెల్లం స్వాధీనం..**



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి పాలెంకొండ వద్ద పోలీసులు నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహిం చారు. ఈ దాడులు డీఎస్పీ కేశప్ప ఆధ్వర్యంలో సోమవారం జరగగా పాలెంకొండ సమీపంలోని చిన్న తిప్ప సముద్రం చెరువు కట్ట కింద వాగులో అతి పెద్ద కుటీర పరిశ్రమలా నడుపుతున్న నాటు సారా తయారీ భారీ డంపును గుర్తించారు. ఐదు వేల లీటర్ల ఊట, వెయ్యి కిలోల నల్ల బెల్లం, 500 లీటర్ల సారా సీజ్ చేశారు. పట్టుబడిన, ఈ దాడుల్లో సీఐ లు ఎన్ శేఖర్, వల్లి బాష, ఎస్ఐ లు సుధాకర్, రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ తాలూకా పోలీసులు ప్రభాకర్ తదితరులు ముకుమ్మడిగా దాడులు చేపట్టి భారీ స్థాయిలో నాటు సారా ధ్వంసం చేశారు. కాగా నిందితుడు రవి పరార్ కావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ తెలిపారు



## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**మైదానంలో సేమియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజకమల్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో పూర్తిగా సమన్వయం చేసుకొని పెరేడ్ మైదానంలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి వేడుకల విజయవంతానికి కృషి చేస్తామన్నారు. అధికారులందరూ ఒకరోజు ముందుగా పెరేడ్ మైదానాన్ని సందర్శించి చేయవలసిన ఏర్పాట్లపై తగు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ రంగస్వామి, ఎస్డిసి శ్రీలేఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లో పోలీసులు ఏకపక్ష ధోరణి వీడాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరులో పోలీసులు ఏకపక్ష ధోరణి వీడాలని టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రొద్దుటూరులో నమోదయ్యే కేసులలో టిడిపి వారిని తప్పా వైసీపీ వారిని అరెస్టు చేయరా అని ప్రశ్నించారు. ఎస్ఈబీ స్టేషన్‌లో ఎస్పీని దూషించిన వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై సుమోటోకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాకీడబ్బులు అడిగినందుకు తెదేపా నాయకుడు దస్తగిరి ఆయన కుమారుడి పై హత్యాయత్నం, కిడ్నాప్ కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. 2022లో నమోదైన హత్యాయత్నం కేసులో వైపాపా నాయకులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. మహిళా ఎస్సై పై ఇసుకాసురులు డాడిచేస్తే నిందితునులను ఇప్పటికీ పట్టుకోలేదన్నారు. ఈ సంఘటనల విషయంలో పోలీసులు సంఘాలు ఎందుకు స్పందించలేదో తెలిపాలన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఏకపక్ష ధోరణి వీడాలని కోరారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో నిజానిజాలు నిర్ధారణ చేయించి తీరతామన్నారు. త్వరలోనే అన్ని ఆధారాలతో కేంద్రఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, నాయకులు కోట శ్రీదేవి, సుంకర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూచి ఓర్వలేకే టిడిపి నాయకుల విమర్శలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూచి ఓర్వలేకే టిడిపి నాయకులు ఆయనపై విమర్శలు చేస్తున్నారని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎంఆర్ కాలనీలోని అమృత్ పథకం కోసం పైపుల ఏర్పాటు సమయంలో పాడైన రోడ్డు పున:నిర్మాణానికి 7.50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని, 3,4 రోజుల్లో పూర్తవుతాయని వివరించారు. టిడిపి నాయకులు కేవలం వారి ఎమ్మెల్యే టికెట్ కోసం ఎమ్మెల్యే ను నిందించడం సరికాదన్నారు. ప్రజలకు నిజానిజాలు తెలుసని, వారుసరైన అభ్యర్థికే ఓటేస్తారని తెలిపారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠా నేపథ్యంలో వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వితరణ చేశామన్నారు.

# నూతన దేవాలయాల భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మెన్



**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండలంలోని షికారుపాలెం పంచాయతీ పరిధిలో గంగమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ మరియు తాటిగుంటపల్లి గ్రామం లోని నాయనవారిపల్లి శ్రీరామ భజన మందిరం నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. శంకుస్థాపన వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామాలలో వారికి మహిళలు హారతి పట్టారు. ఈ కార్యక్రమం ఆ గ్రామ సర్పంచి గోపిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండలం ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి వీఆర్ విద్యా సంస్థల అధినేత వీఆర్.రెడ్డి అనిల్ రెడ్డి మట్లి సర్పంచ్ నాగార్జునాచారీ సంజీవరెడ్డి రాజారెడ్డి మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి నారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి సీతంపేట నాయకులు వెంకట్రాజు మాజీ సర్పంచ్ లచ్చుమయ్య కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ జోనల్ 1కు కమిటీ సభ్యునిగా ఎన్నికైన సుంకర మురళి



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ ప్రొద్దుటూరు నియోజకవర్గనికి చెందిన సుంకర మురళిని జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెళ్ల మనోహర్ రాయలసీమ జోన్ -1 కు కార్యనిర్వక కమిటీ సభ్యునిగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాల కమిటీ సభ్యులు, కోర్ కమిటీ జిలాన్ బాషా, సుంకర మురళి కృష్ణ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితుల గురించి నాదెండ్ల మనోహర్ కి వివరించారు. సుంకర మురళీ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు తమ నాయకుడు పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభ్యున్నతి

## -టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల




**సుండుపల్లె మేజర్ న్యూస్:** బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ముందడుగు వేసిందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం రాజంపేట నియోజకవర్గం టి.సుండుపల్లి టీడీపీ కార్యాలయంలో కల్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ నాయకులు, ప్రజలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్యాల మాట్లాడుతూ బీసీ ప్రజలు శ్రమజీవులని,చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణచి వేయబడ్డారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు వరకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అన్ని విధాలుగా అణచివేతకు గురి చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గత 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించి16,800 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బీసీ నాయకులు హత్య చేయబడ్డారని, 2540 మంది దాడులకు గురయ్యారని,26,000 మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని,13 బీసీ భవనాలకు కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్షిప్పులు,ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, కులవృత్తులు వారికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు,చంద్రన్న పెళ్లి కానుక, తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్, చంద్రన్న బీమా వంటి పథకాలను అందజేసి బీసీలకు వెన్నుదన్నుగా తెలుగు దేశం పార్టీ నిలిచిందని తెలిపారు. మత్స్యకార, చేనేత, బోయ-వాల్మీకి, నాయి బ్రాహ్మణ, రజక, గీత కులాలు, కురుబ, యాదవ వంటి కులవృత్తుల వారికి అనేక పతకాలు ద్వారా చేయూతనందించడం జరిగిందని వివరించారు. జగన్మోహన్ రెడ్డి బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు చేయకుండా వారిపై దాడులకుపాల్పడి ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు పాల్పడ్డారని, రానున్న ఎన్నికలలో బీసీలు ఐక్యమై వైసీపీని బంగాళాఖాతంలో కలిపి బీసీల ప్రగతికి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప, పాలఏకిరి సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రామ్మోహన్,తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు యాదవ్, మోడెమ్ సిద్ధయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి బారతాల శ్రీధర్‌బాబు, బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు పిల్లింగారి సురేంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శి అలగాని రెడ్డప్ప, కురబ,రజిక,బెస్త, సగర సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీనర్లు జనార్ధన్ గౌడ్, జ్ఞానమూర్తి, బొంబాయి దుర్గాప్రసాద్,తాళ్లపాక వేణుగోపాల్, మేకల మహబూబ్ బాషా ఆనంద నాయక్, సుబ్బరాము, ప్రసాద్ రాజు, జనసేన నాయకులు వీర మహిళ రెడ్డిరాణి,రామ శ్రీనివాసులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శిలాఫలకంలో పేరుపై ఫిర్యాదు

## -ఎంపీడీవోకి వినతిపత్రం అందించిన టిడిపి నాయకులు కూలూరు ప్రతాపరెడ్డి..



**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పైడికాలువ గ్రామంలోని నూతన ఆర్బికే భవనం నందు శిలాఫలకం పలకంలో మాజీ సర్పంచ్ ఓ వి. సుబ్బారెడ్డి పేరు తొలగించాలని శీతోర్ పల్లి టిడిపి నాయకుడు కూలూరు ప్రతాప్ రెడ్డి ఎంపీడీవో జయశ్రీకి ఫిర్యాదు చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ కాకపోయినా మాజీ సర్పంచ్ అని శిలాఫలకాలపై పేరు రాపిచ్చుకోవడం ఎలా అని ఎద్దేవా చేశారు, ఈ విషయంపై చరవాణి ద్వారా డిపిఓకి ఫిర్యాదు చేసి, ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు, తాను సర్పంచ్ ఎప్పుడుఎన్నిక అయ్యాడో ధృవీకరణపత్రంచూపించి తననిజాయితీ నిరూపించుకోమన్నారు, ఈవిషయంపై ఎంపీడీవోను వివరణ అడగగా ఎంపీడీవో మాట్లాడుతూ మీరు ఇచ్చిన సమాచారంతో ఆర్‌బికే భవనాన్ని పరిశీలిస్తామన్నారు..

# రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం బి. కొత్తకోట పట్టణంలో మండల టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వారు విమర్శించారు. టిడిపి పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ కనకంటి ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప, టిడిపి నాయకులు హుస్సేన్ ఖాన్, ప్రకాష్, చాకన రాజా, దేవుడు నాగరాజు, సూరి, గోపి, బాలాజీ, నాసిర్, ఇమాం సాబ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**కలికిరి మేజర్ న్యూస్ :** నాటు సారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఏ ఎస్ ఐ మధుసూదనాచారి తెలిపారు. పోలీసుల కథనం మేరకు కలికిరి టౌన్, నగిరిపల్లి క్రాసు వద్ద కాపురముండు కోలా నాగులు (55), అను వ్యక్తి కలికిరి పీలేరు రోడ్డులో, తోపుకాడ హరిజనవాడ సమీపాన సోమవారము ఉదయము నాటు సారాయి ప్రజలకు అమ్ముతుండగా, సమాచారము అందిన వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ఆదేశాలపై కలికిరి పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ.మధుసూదనాచారి, తన సిబ్బంది హెడ్-కానిస్టేబుళ్లు రాజేంద్ర, మదనమోహన రెడ్డి, కానిస్టేబుల్ జిలానీ తో కలిసి దాడి చేసి కోలా నాగులును అరెస్టు చేసి, అతని వద్ద వుండిన 17 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకొని, కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండుకు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
23 జనవరి 2024

# ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల పట్టణం కదిరిరోడ్డులో వెలసినటువంటి శ్రీ అభయాం జనేయ స్వామి 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్ మరియు ఉభయ దాతల ఆధ్వర్యంలో ఉదయాస్తమాన స్వామివారికి మేల్కొలుపు సేవ అనంతరం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో భక్తులకు ఉభయాంజనేయ స్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ఉభయ దాతల సహాయ సహకారాలతో కొన్ని సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అదేవిధంగా నేడు కూడా భారతావని మొత్తం రామ మందిరం ప్రాణ ప్రతిష్టతో పులకిస్తుండగా అంతటి మహత్తరమైన రోజు అయినటువంటి నేడు ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం శుభ పరిణామంగా భావిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్తజనానికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఉభయ దారులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజున్నిసా పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం అన్ని సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కేజీబీవీ లలో చదువుతున్న పిల్లలు అంతా గ్రామీణ ప్రాంత పిల్లలని అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యాహక్కు చట్టం ప్రకారం మైనర్ బాలికలు చిన్నవయసులోనే వివాహాలు చేసుకోకూడదని బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పది ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్నాయని బాగా చదివి మంచి ఫలితాలు సాధిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగలక్ష్మి న్యాయవాది సిద్ద య్య ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల వెంటనే స్పందించి సంతృప్తి సమాధానం అందించాలి

## - కలెక్టర్ వి. విజయ్ రామరాజు..



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు వెంటనే స్పందించి అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు తోపాటు, జేసీ గణేష్ కుమార్ గణేష్ కుమార్, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, డిఆర్ డీఏ పి డి, ఆనంద్ నాయక్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యుష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలలో చక్రయపేట మండలం, మారేళ్ళమడక గ్రామాయనికి చెందిన బొజ్జ శ్రీదేవి మారేళ్ళమడక గ్రామ పొలంలో రోడ్డు విస్తరణకు భూమిని తీసుకున్నారని నష్టపరిహారం చెల్లించాలని అభ్యర్తించారు. కడప సాయిపేట కు చెందిన సి. తులసమ్మ ఇంటి స్థలం మంజూరు చేయాలని, జమ్మలమడుగు మండల కేంద్రానికి చెందిన ఏస్. చలమయ్య తన అన్న తనకు తీయకుండా భూమిని తన పేరుపై ఆన్లైన్ చేసుకున్నారని అన్నదమ్ముల భాగములు పంచాలని, మైదుకూరు వినాయకనగర్ కు చెందిన ఎస్. లక్ష్మీ దేవి పొదుపు సంఘం లో 2021 వరకు డబ్బులు కట్టనని తిరిగి తనకు ఇవ్వాలని, అలాగే పింఛన్ కూడా ఇప్పించాలని స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అరెస్టు దుర్మార్గం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్



**మైదుకూరు మేజర్ న్యూస్:** అంగన్వాడిలసమస్యల పరిష్కారంకోసం 42,రోజులుగ సమ్మె నిర్వహిస్తూ గత 5రోజులుగా విజయవాడలో ఆమరణనిరాహారదీక్ష చేస్తున్నరని సోమవారం జగనన్నకు చెబుదాం అంటూ కోటిసంతకాలు సేకరించి విజయవాడకి బయలుదేరినఅంగన్వాడి కార్యకర్తలను ఎక్కడికి అక్కడ వాహనాలను అడ్డుకుని అరెస్తులుచేసి రాత్రంతా స్టేషన్లలో పెట్టడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ అన్నారు. మైదుకూరు నుండి విజయవాడకివెళ్తున్న10 మంది అంగన్వాడి కార్యకర్తలను పోలీసులు మల్లేపల్లి దగ్గర అదుపులోకి తీసుకొనిఅరెస్ట్ చేసినారు. డీఎస్పీ కార్యాలయంలో రాత్రంతా ఉంచినారు ఉదయాన్నే అంగన్వాడి నాయకురాళ్లను పరామర్శించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుజి.శివకుమార్ ,సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ మల్లేపల్లిదగ్గర వాహనాలు ఆపి పోలీసులుఅరెస్టులు చేసి అర్ధరాత్రి సమయంలో తీసుకెళ్లి నోటీసులు ఇవ్వడం రాత్రంతా డి.ఎస్.పి కార్యాలయంలోనే ఉంచుకోవడం అన్యాయం దుర్మార్గమని జగన్మోహన్ రెడ్డి పోలీసుల చేత అంగన్వాడీలను భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వానికిది తగదని వారు విమర్శించారు, సమస్యలనుపరిష్కరిం చాల్సిన ప్రభుత్వం పరిష్కరించకపోగా నిర్బంధాన్ని కొనసాగించడం అత్యంత బాధాకరమని పోలీసులు కూడా అర్ధరాత్రి సమయంలో అరెస్ట్ అయిన వారిని పరామర్శించడానికి వచ్చిన వారిని కూడా కలవనియలేదని. ఒకరిద్దరు పోలీసులు దురుసుగా ప్రవర్తించటం,తెల్లపేపర్ మీద సంతకాలు చేయించుకోవటం సరికాదని,11గం లసమయంలో అరెస్టు కాబడిన మహిళలను పరామర్శించడానికి వచ్చిన తోటి అంగన్వాడి కార్యకర్త తన కొడుకుతో పాటువస్తే అతనికి సంబంధించిన బైక్ ను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సరికాదని వారన్నారు. ప్రభుత్వం పోలీసులకు ప్రజలకు దూరాన్ని పెంచే పనులుచేస్తుందని వారు ఆరోపించారు,జగన్ మోహన్ రెడ్డి దుందుడుకు చర్యలకు పలితం అనుభవిస్తాడని వారు హెచ్చరించారు, జగన్ మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలకు పోకుండా అంగన్వాడిలతో చర్చించి వారి సమస్యలనుపరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు అజయ్ కుమార్,రాజశేఖర్, నాయకులు,, రాయప్పా, ఒబయ్యా, సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

# బంగారు చైను కోసం వృద్ధురాలికి కత్తిపోట్లు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లిలో ఆదివారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగారు చైను కోసం సొంత మనవడే అవ్వను కత్తితో అతి దారుణంగా 20 చోట్ల పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనపై వివరాలు. మండలంలోని కోళ్లబైలు గ్రామం, సచివాలయం2 వద్ద వుండే రఘునాథ్ భార్య సుగుణ(50) పై తన మనవడు ఉదయ్ బంగారు చైను కోసం కత్తితో దాడి చేశాడు. ఆమె ప్రతిఘటించడంతో 20 చోట్ల అతి దారుణంగా పొడచాడు. స్థానికులు బాధిత మహిళను వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు.బంగారు చైను కోసం అవ్వను 20 చోట్ల పొడిచేశాడు.మదనపల్లిలో ఆదివారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగారు చైను కోసం సొంత మనవడే అవ్వను కత్తితో అతి దారుణంగా 20 చోట్ల పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనపై వివరాలు. మండలంలోని కోళ్లబైలు గ్రామం, సచివాలయం2 వద్ద వుండే రఘునాథ్ భార్య సుగుణ(50) పై తన మనవడు ఉదయ్ బంగారు చైను కోసం కత్తితో దాడి చేశాడు. ఆమె ప్రతిఘటించడంతో 20 చోట్ల అతి దారుణంగా పొడచాడు. స్థానికులు బాధిత మహిళను వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు ప్రస్తుత ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న తాలూకా సిఐఎం శేఖర్ సిబ్బందితో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. పంచినామానంతరం మృద్దేహాన్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చరీకి తరలించి కేసు నమోదు అనంతరం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిడిపి కార్యాలయం ప్రారంభించిన భూపేష్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్:** మండలంలోని చిలమకూరు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పలువురు భూపేష్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారు భాస్కర్ రెడ్డి,నాగేంద్ర, ప్రతాప్, రంజిత్, కుమార్, దస్తగిరి, గంగాధర్, ఇమామ్, హుస్సేన్, బాలస్వామి, మునీంద్ర,నూరు, వీరితోపాటు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ జయరామిరెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు శివనాథ్ రెడ్డి, మండల జనసేన పార్టీ కన్వీనర్ జగదీష్, మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి చిలమకూరు గ్రామ నాయకులు నాగేశ్వరరెడ్డి అరవింద్ సూరి మెకానిక్ మహేష్ వెంకటసుబ్బయ్య సుధాకర్ మునికృష్ణ రాజా మాలిక్ ఇస్మాయిల్ ఓబులేసు బాబు,రమేష్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత : ఎస్ ఐ రహీముల్లా



**కె.వి పల్లి మేజర్ న్యూస్:** అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడంతో పాటు శాంతి భద్రతలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని కలికిరి నుండి కే.వీ. పల్లికి బదిలీపై వచ్చిన ఎస్సై రహీముల్లా అన్నారు. కె.వి పల్లి మండలంలోని ప్రజలు ధైర్యంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదులు చేయవచ్చునని అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా నేరాలు జరగకుండా కాపాడడమే సామాన్య మానవునికి న్యాయం చేయాలని సంకల్పంతో పనిచేయడం మా ధ్యేయమన్ని ఆయన అన్నారు.

# ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీ కనుగొండవారిపల్లిలో సోమవారం ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య... వివరాల్లోకి వెళితే కనుగొండవారిపల్లికి చెందిన ఎన్.చలపతి (42) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మద్యానికి బానిసై వచ్చే డబ్బుతో తాగి జల్సాలకు అలవాటు పడ్డాడు. అతని బాధ భరించలేని భార్య గత కొద్ది రోజులు క్రితం పుట్టింటికి వెళ్ళి పోవడంతో అతను ఒంటరితనం భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్సై గాయత్రి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి మృతుని భార్య రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమాన

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 15 రోజుల జైలు,10 వేల అపరాదం విధించినట్లు వన్ టౌన్ సిఐ వల్లి బాష తెలిపారు. సోమవారం సీఐ మీస్యితో మాట్లాడుతూ మదనపల్లి మండలం, రామాచర్లపల్లిలో ఉండే కోసూరు శ్రీనివాసులు(45) మద్యంసేవించి ఆటో నడుపు చుండగా పట్టుకొని బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయించామన్నారు. మద్యంతాగినట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదుచేసి స్థానిక స్పెషల్ సెకండ్క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ ఎదుట హాజరుపరచగా శిక్ష చెప్పారన్నారు

# పేకాట ఆడుతున్న 20 మంది అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం కొత్తపల్లి హంద్రీనీవా కాలువ సమీపంలో జూదంఆడుతూ పరారైన నిందితులను వారి ద్విచక్ర వాహనాల నెంబర్లు ఆధారంగా గుర్తించి 20 మందిని అరెస్టు చేసినట్లు మదనపల్లి డి.ఎస్.పి కేశప్ప తెలిపారు. సోమవారం తాలూకా పోలీస్ స్టేషన్లో నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. డిఎస్పీ మాట్లాడుతూ హంద్రీ నీవా కాలువద్ద పెద్దఎత్తున జూదం ఆడుతున్నట్లు తాలుక సీఐశేఖర్కు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించగా వాహణాలు వదిలేసి జూదరులు పరారైయ్యారని చెప్పారు. వాహనాలను సీజ్చేసి వాటిఆధారంగా నిందితులను గుర్తిం చి రూ 80400 నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. సీఐ శేఖర్, ఎస్ఐలు సుధాకర్, రవికుమార్లను అభినందించారు

## పలు కార్యక్రమాలలో దాసరిపల్లి జయ చంద్రారెడ్డి



నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లి మండలం జుంజర పెంట పంచాయతీ బురుజుపల్లిలో గ్రామ పెద్దల ఆహ్వానంతో రామాలయ భూమి పూజ కార్యక్రమంలో టీడీపీ నేత దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం జనసేన తంబళ్లపల్లి ఇంచార్జ్ పోతుల సాయినాథ్ తదితర గ్రామ పెద్దలతో కలిసి పాల్గొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వచ్చి బాణసంచాతో డప్పు వాయిద్యాలతో నేతలకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన తెదేపా జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాసరిపల్లి జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా మన గ్రామంలో ఆలయ నిర్మాణం చేపట్టడం అందుకు తమరి ఆహ్వానంతో భూమి పూజ కార్యక్రమానికి రావడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం బురుజుపల్లి రామాలయ నిర్మాణానికి తన వంతు విరాళాన్ని అందిస్తానని సభాముఖంగా ప్రకటిం చారు. అనంతరం అర్ .యన్.తండా పంచాయతీ ఎద్దుల వారికోట రాజారెడ్డి తదితర పెద్దలు గ్రామస్తుల ఆహ్వానం మేరకు అక్కడ భారీ ఎత్తున నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి అక్కడ గ్రామస్తులతో సమావేశంలో ప్రహరీ గోడ నిర్మాణానికి అయ్యే ఖర్చును తాను బరిస్తానని గ్రామస్తుల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. అక్కడ గ్రామస్తులు ఆలయానికి సంబంధించి ఇటీవల నూతనంగా పట్టిన దేవరెద్దుకు ప్రత్యేకమైన పూజలు చేసిన జయ చంద్రారెడ్డి అనంతరం బి కొత్తకోట మండలం శీలంవారిపల్లి పంచా యతీ గుంతా వారిపల్లిలోభీమగాని మాధవరెడ్డి గ్రామస్తుల ఆహ్వానంతో శ్రీరామచంద్ర మూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తన ప్రధానమైన అనుచరులతో హాజరై నూతనంగా ప్రతిష్ఠించబడిన శ్రీ రాములవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామస్తులతో కలిసి భోజన కార్యక్రమంలోపాల్గొన్నారు.అన్నిదైవిక కార్యక్రమాలలో జయ చంద్రా రెడ్డితో పాటు భారీ ఎత్తున తెలుగుదేశంపార్టీ జనసేన నాయకులు కార్యకర్తలు మాజీసర్పంచ్లుకొండారెడ్డి, సిద్ధమల్ రెడ్డి,రాజారెడ్డి, చల్లపల్లి వేణుగోపాల్ రెడ్డి. మార్కిరి ఆంజనేయరెడ్డి, మంత్రి ప్రసాద్ రెడ్డి,పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, పట్రా చంద్రమోహన్ రెడ్డి, కే నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, చల్లపల్లి పవన్ కుమార్ రెడ్డి,చిటికి శివారెడ్డి, పట్టెం హరీష్ ,అరుణ్ , రమాధవ, అనిల్, చరణ్ రాయల్ రామాలయ కమిటీ నిర్వహకులు మరియు గుంత వారిపల్లి మాధవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి ఎర్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరు ఎస్సైగా బాధ్యతలు వెంకటరమణ



**వల్లూరు మేజర్‌న్యూస్ :**
శాంతి భద్రతలకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ అన్నారు, వల్లూరు పోలీస్ స్టేషన్ నందు సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు, వివరాల్లోకి వెళ్తే గతంలో పలుచోట్ల పనిచేస్తూ కడపకు వచ్చి కడప నుంచి వల్లూరుపోలీస్‌స్టేషన్‌కుబదిలీఅయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్కా, జూదం, అక్రమ మద్యం, ఇసుక తరలింపు వంటి వాటిపై అక్రమ వివాదాలకుపాల్పడితే మండలంలో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..

## యువతి అదృశ్యంపై కేసు నమోదు...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని మాలిక్ టాకీస్ వీధిలో నివాసమున్న కుంచపు వెంకటరమణ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అతనికి ఇద్దరు కుమార్తెలు వారిలో చిన్న కుమార్తె (14) బి కొత్తకోట లోని కస్తూర్బా పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది. సంక్రాంతి సెలవులు రావడంతో ఇంటికి వచ్చింది.ఆదివారం రాత్రి ఇంటి ఆవరణంలో కుటుంబ సభ్యులందరూ నిద్రించారు. సోమ వారం ఉదయం వేకువజామున లేచి చూడగా కుమార్తె కనబడకపోవడంతో చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్లల్లో గాలించారు. కనబడకపోవడంతో అదృశ్యమైందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గాయత్రి తెలిపారు.

## నబి కోటలో కడప ఎడ్యుకేషన్ క్యాంప్..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప నగరం రవీంద్ర నగర్ ఏరియా లో ఉన్నగుల్ ఖాన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నబి కోట నందు చదువు దాని ప్రాముఖ్యత విద్యార్థిని విద్యార్థినిలకు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు కడప ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహించారు. గుల్షన్ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదవాలి. చదువు మరియు దాని నాణ్యత వాటి ఉపయోగాలు ప్రతి సబ్జెక్టులో నైపుణ్యత సాధించడానికి అహర్నిశికృషిచేయాలని అన్నారు, విద్యార్థి విద్యార్థులకు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఏ జాబ్ అహ్మద్, ఉపాధ్యక్షుడు కరీముల్లా ఖాన్, కార్యదర్శి అలీమ్ అసద్, సహాయ కార్యదర్శి అన్వర్‌హుస్సేన్, కమిటీ సలహాదారులు బాబా ఫక్రుద్దీన్, సాహెబ్ ఫర్హాతుల్లా, హింది పండిట్ టీచర్ మహమ్మద్ అలీ ఖాన్, అడ్వకేట్ ఆన్సర్ అలీఖాన్,యూనస్, కమిటీ మెంబర్స్ తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు..



## సిఐ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**వేంపల్లె మేజర్ న్యూస్:** సీఐ చాంద్ బాషా చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. సోమవారం వేంపల్లె పోలీసు స్టేషన్ నందు ఆయనతో పాటు ఎస్సై తిరుపాల్ నాయక్, 10టివి రిపోర్టర్ శివకేశవరెడ్డి, టివి5 రిపోర్టర్ రఘునాథ్ రెడ్డి, సూర్య పత్రిక ప్రతినిధి జీ.ఎస్ ఖదీర్, వైకాపా మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, ఏఎస్సై శ్రీనివాసమూర్తి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీత రామ దీపోత్సవం



**నందలూరు మేజర్‌న్యూస్:**
అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని సచివాలయం సర్కిల్ వద్ద ఎంబలూరు నరసింహ స్వామి, నారపు శెట్టి వేణు ఆధ్వర్యం లో మహిళలు పెద్ద ఎత్తున దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉబయదారులు బాలాజీ శివశంకర్ కుటుంబ సభ్యులు శ్రీరాముల వారి చిత్రపటాన్ని ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా ఉభయాన్ని( తీర్థ ప్రసాదాలు) తీసుకు వచ్చి మంటపంపై ఏర్పాటు చేశారు. అనంతరం అర్చకులు బండాత్మకూరు శివకుమార్ శర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించి ఉభయ దారులు భక్తులకు పానకం, వడపప్పును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేశారు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శోభా యాత్రలో చిన్నారులు వేసిన వివిధ దేవతా మూర్తుల వేషధారణ లకు చొప్ప వారి గొప్ప వారి పల్లెకు చెందిన పల్లెకు చెందిన భారతాల శ్రీధర్ బాబు యాదవ్‌ఆధ్వర్యంలోబహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మస్తానయ్య , అరిగే రాంబాబు , హరిబాబు, హెచ్. డి ప్రసాద్, మోడపోతుల రాము, అవినాష్ రెడ్డి, గెలివి మల్లికార్జున్ శెట్టి, కుర్ర మణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయడమే వైసీపీ అజెండా

### ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరును అన్ని రకాలుగాఅభివృద్ధి చేయడమే వైసీపీ అజెండా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కోసం పైపుల ఏర్పాటు సమయంలో పాడైన రోడ్డు పున:నిర్మాణానికి 7.50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని తెలిపారు. పట్టణంలో అన్ని వీధులలో రోడ్డు, సిసి రోడ్డు, మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేయడమే వైసీపీ అజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు,కౌన్సిలర్లువరికూటిఓబుళరెడ్డి, సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.



## మాదిగల రాజకీయ సమన్యాయ మహాసభను జయప్రదం చేయండి

**పులివెందుల మేజర్‌న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు అన్యాయం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఎస్సీ అసెంబ్లీ రిజర్వుడు స్థానాలు 29లో మాదిగల తక్కువ సీట్లు కేటాయిస్తున్నారు. మాదిగల ను విస్మరిస్తున్నారు. అలాగే 4 పార్లమెంటు స్థానాల్లో మాదిగకుతక్కువసీట్లు కేటాయించడం జరుగుతుంది. మాదిగల జనాభా ప్రాతిపదికన మేమెంతో – మాకు అంతవాట కావాలి. 29 అసెంబ్లీ స్థానాలలో 15 అసెంబ్లీ సీట్లు 4 పార్లమెంటు స్థానాల్లో 2 స్థానాలు అని రాజకీయ పార్టీలు మాదిగలకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు డిమాండ్ చేశారు. అలాగే రాయలసీమ జిల్లాల 11 స్థానాల్లో మాలలకే ఎక్కువ సీట్లు ఇస్తున్నారు. ఎక్కువ మాదిగల ఉన్న తిరుపతిలో ఎంపి సీటుమాదిగలకు కేటాయిం చాలి. మాదిగల ఎక్కువగాఉన్నపూతల పట్టు నియోజకవర్గం మాదిగలకు ఇవ్వాలని ఆ ప్రాంతంలో అత్యధికంగా బలమైన మాదిగ సామాజిక వర్గం కలిగిన తోట వెంకటేష్‌కి ఎంఎల్ఏ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు.డిమాండ్లు1. మాదిగల కు 29 అసెంబ్లీ స్థానాలలో 15 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి.2,. 4 పార్లమెంటు స్థానాల్లో 2 మాదిగల కు కేటాయించాలి.3. రాయలసీమ జిల్లాల 11 అసెంబ్లీ స్థానాలలో మాదిగల కు సమన్యాయం చేయాలని.4. అని రాజకీయ పార్టీలు మాదిగలకు 15 అసెంబ్లీ సీట్లు 2 పార్ల మెంటు సీట్లు కేటాయించాలి. ఈ కార్యక్రమంలో జి. వరదరాజులు జాతీయ ప్రధాన కార్యదర్శి,, తోట వెంకటేష్ పూతలపట్టు నియోజకవర్గం ఎంఎల్ఏఅభ్యర్థి, ఎదురూరుబాబు జిల్లా అధ్యక్షుడు , వీరపు శేఖర్ జిల్లా ఉపాధ్యక్షుడు,, కొట్టం సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శి, కె.వెంకట సుబ్బయ్య జిల్లా కార్యదర్శి,, పాలెం భరత్ జిల్లా కార్యదర్శి,, కమ్మటి నాగేంద్ర పులివెందుల ఇంచార్జి,, పులివెందుల కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం




**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల పడమర ఆంజనేయ స్వామి గుడిలో అనగా మార్కెట్ ఆంజనేయ స్వామి గుడిలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగినది .ఈ కార్యక్రమమునకు ప్రతాప్ రెడ్డి చలమారెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం జరిగినది పూజారి వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి పాలకమండలి సభ్యులు పొట్టిపాటి మాధవాచారి రామోజీ మల్లికార్జున నంగి సోమేశ్వరమ్మ ఆలయ ఈవో రమణ ఆలయ సిబ్బంది చలమారెడ్డి దశరథ రామిరెడ్డి చక్రధర ఆచారి అనేకమంది భక్తాదులు అశేషంగా పాల్గొన్నారు

# బిజెపి నాయకుడు మాచనూరు సుబ్బరాయుడుకి ఘనంగా సన్మానం

**మైదుకూరు మేజర్ న్యూస్** : మైదుకూరు లోని భారతీయ జనతా పార్టీ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, రామకృష్ణ గారిని గోపిరెడ్డిపల్లె,గుడిప్రాంగణంనందుఊరి పెద్దలు పూలమాలవేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడంజరిగింది.అయోధ్యలో రామ ప్రతిష్ట సందర్భంగా మైదుకూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు పట్టణములో పెద్దమ్మ గుడి, నంద్యాల రోడ్డు దేవాలయం, మాధవ రాయుడు దేవళము, గోపిరెడ్డి పల్లె, రామప్ప గారి పల్లె, వరదాయపల్లే, వనిపెంట, అరుంధతి నగర్, బ్రహ్మంగారి మఠం మండలము రేకుల కుంట గ్రామాల్లో శ్రీరామ దేవాలయాలు భజన కార్య క్రమములు నిర్వహించడం జరిగినది. ప్రతి దేవాలయం లోను ద్వారా ప్రత్యక్ష ప్రసారము ద్వారా శ్రీ రామ ప్రతిష్ట కార్య క్రమం ను గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రతి దేవళము లోను అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది.



# శాశ్వత జీపుల స్టాండ్ ప్రారంభం

## వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ జీప్ ,కార్‌లకు సంబంధించి పులివెందులలో ఇది వరకు శాశ్వత జీపుల స్టాండ్ లేకపోవడంతో స్థానిక డ్రైవర్లు అందరూ ఎంపి అవినాష్ రెడ్డి మరియు వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపి కృషితో స్థానిక కడప రోడ్ నందు శాశ్వత జీప్ స్టాండ్ కు స్థలం మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన స్థలాన్ని చదును చేయడం జరిగింది. అక్కడ నిర్మించిన నూతన జీప్ స్టాండ్ ను మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి టెంకాయ కొట్టి శ్రీరాముల పటానికి పూజలు చేసి ప్రారంభించడం జరిగింది.తమ సమస్య పై సత్వరమే స్పందించి నందుకు డ్రైవర్స్ అసోసియేషన్ వారు వైఎస్ కుటుంబీకులకు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి జేసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ , డ్రైవర్ సంఘం నాయకులు, డ్రైవర్ లు పాల్గొనడం జరిగింది.

# గండి దేవస్థానం ఛైర్మన్‌కు అభినందనల వెల్లువ..



**కడప మేజర్‌న్యూస్** : శ్రీ గండి వీరాంజనేయ దేవస్థానం ఛైర్మన్‌గా సోమ వారం ప్రమాణ స్వీకారం చేసిన కావలి క్రిష్ణ తేజకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కడప నగరానికి చెందిన సద్గురు రామానంద స్వామి డయాగ్నోస్టిక్స్ ఛైర్మన్ డాక్టర్ పి.వంశీ క్రిష్ణ, మృదుల హాస్పిటల్ మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ లు సన్మాన పత్రం అందజేసి శాలువాతో సత్కరించి,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లా డుతూ క్రిష్ణ తేజ కు పిన్న వయసులోనే గండి దేవస్థానం ఛైర్మన్గా అవకాశం రావడం అదృష్టం అన్నారు. గండి వీరాంజనేయ స్వామి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. వేంపల్లి మండలంలో ప్రజలతో నిత్యం మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కావలి కుటుంబం ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. క్రిష్ణ తేజ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోశ్రీగాయత్రీనేత్రాలయడైరెక్టర్‌డాక్టర్ టి.శశి బిందు, ప్రముఖులు హరినాథ్,శ్రవణ్, ప్రేమ్ కుమార్,సురేంద్ర,మీనా తదితరులు పాల్గొన్నారు..

# పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

## - పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** కమలాపురం శాసన సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి పై కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం చెన్నూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదన్నారు.ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, నేడు అలాంటి పార్టీని విమర్శించడం బాధాకరమన్నారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి 135 సంవత్సరాలు అనుభవం కలిగిన పార్టీపై మనుగడ లేని పార్టీ అనడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే తన గత చరిత్ర తెలుసుకోవాలని నువ్వంటే సమాజానికి తెలియని రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ నిన్ను జడ్పిటిసి సభ్యుని గాను,కడప నగర తొలి మేయర్ గాను చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. మను గడ లేని కాంగ్రెస్ పార్టీ అని అనడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లేనని అలాంటి నీకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు డిపాజిట్ కూడా రాకుండా చేయడం తధ్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ నీ మామ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని రెండు మార్లు పిసిసి అధ్యక్షునిగాచేసిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడాచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఎమ్మెల్యేగా 10 సంవత్స రాలు ఉండి కూడా కమలాపురం నియోజకవర్గంను ఎంత అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచావు అన్న అహం కారంతో కాంగ్రెస్ పార్టీని చిన్నచూపు చూస్తున్నావ్ అని రాబోయే ఎన్నికలలో నీవు పతనం కావడం ఖాయమని, డిపాజిట్ కూడా రాదని ఆయన జ్యోష్యం చెప్పారు. నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోవడం తధ్యమని మరలా నీకు రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలోనే అని అన్నారు.

# రామరాజ్యం వస్తుంది : భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** రామరాజ్యంలో ప్రజలు సుఖంగా ఉండాలని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని దేవగుడి గ్రామంలో రామాలయంలో రామునికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- రాక్షస సంహారం అనంతరం అయోధ్య రామయ్య పాలనలో ప్రజలు సుభిక్షంగా,సుఖ, సంతోషాలతో జీవించారు.అలాగే మన రాష్ట్రాన్ని పీడిస్తున్న రాక్షస పాలన అనంతరం తిరిగి చంద్రన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా,సుఖ శాంతులతోవుంటారనిజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి దేవగుడి భూపెష్ రెడ్డి అన్నారు. అయోధ్యలోరామయ్యవిగ్రహప్రతిష్ట మహోత్స వాన్ని దేశంలోని అన్ని రామాలయాలలో పండుగ జరుపుకుంటున్న సందర్భంగా దేవగుడి లోని రామాలయంలోప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఉన్న రామాలయంలో కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు రాక్షస పాలనకు ప్రజలు గుణపాఠంచెప్పేసమయం ఆసన్నమైందని అన్నారు చంద్రబాబునాయుడునేతృత్వంలోరాబోయే రోజుల్లో రామయ్య నాటి పాలన వస్తుందని అన్నారు.



# ఆర్థిక సాయం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లెలో ఒక ఆడపడుచు పెళ్లికి30వేలుఆర్థిక సహాయం చేసి తన విశాల హృదయంతో ఉధారతను ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత, ఆయన సతీమణి మరొకసారి చాటుకున్నారు. ఓబులవారిపల్లె మండలం పెద్ద ఓరంపాడు , పంచాయతీ కి చెందిన శ్రీ గౌరీ సిద్దేశ్వర స్వామి ఆలయ అర్చకులు కణితి హరిబాబు,పేరుకే అర్చకులు,కానీ తన కుటుంబ భారాన్ని ఒక్కడే మోస్తూ ఎంతో కష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కుమార్తె కణితి అర్చన వివాహ నిమిత్తం కొరకు ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ తరఫునఆయనసతీమణి వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



# ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లుతో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర .సాంకేతిక కళాశాల"కుచెందిననాల్గొవసంవత్సర ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు "జాతీయ సేవ పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలంకు చెందిన ఇప్పట్ల గ్రామంలో 'ప్రత్యేక శిభిరాన్ని' నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు గ్రామంలో వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ పి. సుభాషిణి, మెడికల్ అధికారి, లింగాల మండలం పి.హెచ్.సి, కుసుమ కుమారి, నర్స్, ఆశియా బేగం, ఆరోగ్య పర్యవేక్షకులు, చందన, ఆరోగ్య అధికారి, స్వర్ణ, ఏ.ఎన్.ఎం సచివాలయం, పద్మావతి వెంకటేశ్వరమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్థులకు కొన్ని రక్త పరీక్ష, బి.పి పరీక్షలు చేసారు.



గ్రామస్తులకు విటమిన్ , కాల్షియం, షుగర్, నరాల బలహీనత, ఆస్తమా, గ్యాస్ట్రిక్, ఏంటిబయోటిక్, డయాబెటిస్, జ్వరానికి, నొప్పులకు, వాపులకు, స్కిన్ అలెర్జీ, గొంతు నొప్పి, బలానికి వంటి సమస్యలకు మాత్రలు, ఐ డ్రాప్స్, ఇయర్ డ్రాప్స్, గ్యాస్టిక్ నోటి పుండ్లకు సిరప్ లు ఉచితంగా పంపిణి చేసారు. గ్రామస్తులకు గవర్నమెంట్ తరపున నుండే కాకుండా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం తరపున కూడా మందులు పంపిణి చేసారని ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మార్గదర్శకత్వంలో జరుగుతున్నదని కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమఅధికారినజ్మాఅన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవ పథకముకార్యక్రమఅధికారులైన నజ్మా డాక్టర్ నివేదిత,అధ్యాపకులుడాక్టర్‌ప్రవీణ్,డాక్టర్ రాజ శేఖర్,ఎన్.విసుబ్బారెడ్డినాల్గొవసంవత్సర ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోదండ రామునికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు పాల్గొన్న వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** అయోధ్య రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని నగరిగుట్టలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామిదేవాలయంలో స్వామివారికి వేద పండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. రామ,లక్ష్మణ, సీత ఆంజనేయ స్వాములకు వేద పండితులు వేకువ జామున స్వామివారికి పంచా మృతాభిషేకంతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టణ పుర ప్రముఖులు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్నలు దర్శిం చుకున్నారు. వేద పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అలాగే పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వహాలు భక్తులకు అన్నదానకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమానికి రంగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ సుధీకర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ కౌన్సిలర్ పార్న పల్లి కిషోర్, జస్వంత్ రెడ్డి ( నాని) మారుతి ప్రసాద్,ఐటిఐసాయి, కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం దేనియల్ బాబు, విజయ పాల డైరీ ప్రదీప్ రెడ్డి, చలమారెడ్డి, రమణారెడ్డి, తదితరులు అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

**ఆంజనేయ స్వామి గుడిలో అన్నదానం :** నగిరిగుట్టలో సున్నం బట్టి సమీపంలో ఉన్నఆంజనేయ స్వామి గుడిలో ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలుచేసిఅన్నదానకార్యక్రమాన్నినిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇన్చార్జులు పార్లపల్లి కిషోర్ ,చంద్రమౌళి లు హాజరయ్యారు. వీరికికౌన్సిలర్లక్ష్మీప్రసన్న, వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి,వీరారెడ్డి,లుదుష్యాల్వాలతో పూలహారాలతో సత్కరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముని శోభాయాత్ర

టెంకాయలు కొడుతూ హారతులు పట్టిన మహిళలు..



రాముల వారి శోభాయాత్రలో గ్రామ ప్రజలు

**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు గ్రామంలో అయోధ్య శ్రీరాముని శోభా యాత్ర ఘనంగా నిర్వహించారు, అయోధ్య రామ మందిరంలో సోమవారం నాడు శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో శ్రీ రాములవారి గుడి దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే వల్లూరు గాంధీ సెంటర్ నుంచి గ్రామంలోని వీధులన్నీజైశ్రీరామ్అంటూవినాదంతో కుల మత భేదం లేకుండా శోభాయాత్ర నిర్వహించారు, రాములవారికి వీధి వీధి దారి పొడవున బాణసంచా పేలుస్తూ పెద్దఎత్తునమహిళలుటెంకాయలు కొడుతూ హారతులు పట్టారు, బాల రాముని విగ్రహ ప్రతిష్ట విశిష్టతను తెలిపేందుకే ఈ శోభాయాత్రను నిర్వహించారు..

# అఖిల భారత విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బాల రాముడికి ప్రత్యేక పూజలు

– జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అఖిల భారత విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని స్థానిక కోట వీధి కూడలిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగిందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.అలాగే సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ క్యాలెండరును ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్బంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా శతాబ్దాలుగా ఎదురు చూస్తున్న రోజు నేడు నిజం కావడం దేశ ప్రజలందరికి శుభకరమన్నారు. అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రతి ఇంట శ్రీరామ నామాన్ని జపిస్తూ వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపు కోవడం భారతీయ సంస్కృతికి నిదర్శని కొనియా డారు.ఇదే స్ఫూర్తితో భారతీయులందరూ కుల మతాలక తీతంగా ఐకమత్యాన్ని చాటుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు పానకం, ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ,సంఘం ఉపాధ్యక్షుడు రేవంత్, భాస్కరాచారి,యోగి,విశ్వ,జయ స్వర్ణ కారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రామాలయంలో ప్రత్యేక పూజలు



**లింగాల మేజర్ న్యూస్ :** అయోధ్య లో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా లింగాల మండలం అంబకపల్లె గ్రామంలోని రామాలయంలోఘనంగా వేడుకలు నిర్వహించారు గ్రామస్థుల ఆధ్వర్యంలోఉదయం నుంచే ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో జై శ్రీరాం నినాదాలతో పాటు ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది.సీతారాముల వారికి కళ్యాణం నిర్వహించి ఊగేగింపు తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.చెక్కభజన కోలాటం గ్రామస్తులు వీక్షించారు.అయోధ్య బాలరాముడి మహోన్నత ఘట్టం వేడుకలు నేపథ్యంలో అంబకపల్లె గ్రామంలోని రామాలయంలో రాములవారు పూజలు అందుకున్నారు.గ్రామ పెద్దల ఆద్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



# ఎంపీ మిథున్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం

– ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,జెడ్పిటిసి ఉదయ్ కుమార్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం కార్యకర్తలు, నాయకుల సమావేశం ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.సోమవారం జెడ్పిటిసి ఉదయ్ కుమార్ తో కలిసి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హాజరై నాయకులు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్టు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,ఎపి ఎండిసి ఛైర్ పర్సన్ జి.షమీం అస్లామ్,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, మదనపల్లె,నిమ్మనపల్లె రామసముద్రం మండలల ఎంపీపీలు జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు పార్టీ సర్పంచులు,ముఖ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,సింగల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు,వార్డు మెంబర్లు,వివిధ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు,మహిళలు,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.పార్టీ విధివిధానాల ఉద్దేశించి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పార్టీ వైకాపా ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలుపెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారి పిలుపునిచ్చారు.

# ట్రెండ్ సెట్టర్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్ అందుకున్న డా. సయ్యద్ అహ్మద్

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ఆదివారం ముంబైలో టైమ్స్ మీడియా సంస్థ పలు రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారికి ట్రెండ్ సెట్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు బాలీవుడ్ హీరో సునీల్ శెట్టి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది, సేవా విభాగంలో ప్రముఖ సంఘసేవ డాక్టర్ సయ్యద్ అహ్మద్ ఈ అవార్డు వరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషించదగ్గ విషయమని, ఇలాంటి అవార్డ్స్ తనపై బాధ్యతలు మరియంగా పెంచుతాయని తెలిపారు మరియు ఈ అవార్డును రక్తదాత లకు అంకితంచేస్తునట్టుతెలిపారు.తను ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం చేశానని, 50వేల మందికి పై అర్హులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను రక్తం అందించానని, సుమారు 250 కి పైగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశానని, 5వేల మందిపైగా యువకులను శాశ్వత రక్తదాతలుగా తయారు చేశానని తెలిపారు.



# ప్రతి మంగళవారం ఉచిత వైద్య శిబిరం : ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా.ప్రమోద



**కడప మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ వై. ప్రమోద తెలిపారు. సోమవారం నగరంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆమెవిలేకరులసమావేశంలో మాటా ్లడుతూ మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో ప్రతి మంగళవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన ప్రజలు సుదూర ప్రాంతా లకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.అనతి కాలం లోనే ఎందరికో సంతానం ప్రాప్తిని కల్పించామనితెలిపారు.ప్రతి మంగళవారం కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు సైతం చేరువ చేసేం దుకు వీలుగా సామాజికసేవాదృక్పథంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. డాక్టర్కన్సల్టేషన్ పూర్తిగా ఉచితమని, దంపతులకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. అలాగే మహిళలకు బేస్ లైన్ స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసిస్పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తామన్నారు.శిబిరానికి రాదలచినవారు సెల్ 7995629110 ను సంప్రదిం చాలని ఆమె కోరారు..

# మాజీ ఎమ్మెల్యే లక్ష్మి దేవమ్మ విస్తృత పర్యటన...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ సోమవారం పలు పంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అయోధ్య లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పలు రామాలయాలలో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మండలంలోని ఆర్ ఎన్ తాండ, జుం జురపెంట, కొటాల, గుండ్లపల్లి పంచాయతీలలో పర్యటించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం స్థానికంగా గల ఆలయాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెతో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి సుగ వాసి బాలసుబ్రమణ్యం కలసి ప్రస్తుత రాజకీ యాలపై చర్చించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ దేవమ్మ అభిమానులు, కార్యకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి మీ నాయకత్వం అవసం^మని కోరారు. ఆమె వెంట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నంది రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కస్తూరి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు పార్టీలో చేరిక



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే పథకంలో భాగంగా కే కందుల వారి పల్లి పంచా యతీ తుమ్మ చెట్లపల్లి హరిజనవాడ తుమ్మ చెట్ల పల్లి గ్రామంలో కార్యక్రమం జరిగింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు కచ్చితంగా తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తుందని విశ్వనాథ నాయుడు తెలియజేశారు ఆయన ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, చిట్వేలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కె కె చౌదరి, టిడిపి నాయకులు తుంగా పిచ్చయ్య, తుంగా చరణ్, మద్దిన కోటేశ్వరయ్య, బుంగటావుల సబ్బనాగులు, మాచినేని సుధాకర్ నాయుడు, తుంగా రంగయ్య, బుంగటావుల శ్రీనివాసులు, ప్రభాకర్, దుగ్గిన ప్రకాష్ నాయుడు, తుంగా వెంకటయ్య, నక్కపల్లి సర్పంచ్ మద్దిన చంద్ర మోహన్, కె. కందులవారి పల్లి సర్పంచ్, ఏదోటి రాజశేఖర్, మాజీ ఎంపిటిసి కట్టా లోకేష్, మండల లీగల్ సెల్ అధ్యక్షులు నాయిని బాలాజీ, మండల టిడిపి నాయకులు అనంతయ్య యాదవ్, వెంకటేశ్వర రాజు గుండయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, దనాసి పెంచలయ్య, అద్భుత కుమార్, రామిసెట్టి నరసింహులు, బుర్రు సుబ్రమణ్యం యాదవ్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## చెన్నూరు పోలీస్ స్టేషన్ సీఐగా పార్ధసారధి బాధ్యతలు స్వీకరణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు సిఐగా ఎం. పార్ధసారధి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు జిల్లాలోసర్కిల్‌ఇన్స్పెక్టర్‌గా పని చేస్తు ఎన్నికలబదిలీలలోభాగంగా చెన్నూరు పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ అయినందువల్ల నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించినసీఐకుఏఎస్‌ఐలు,పోలీ సులు, స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ విధులకు 34మంది హాజరు..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఐసిడిఎస్ పరిధిలోని మూడు మండలాలకు చెందిన 34 మంది అంగన్వాడీలు విధులకు హాజరైనట్లు సిడిపిఓ నాగవేణి విలేకరులకు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మొత్తం164మందిఅంగన్వాడీవర్కర్లు,134మందిహెల్పర్లు ఉన్నారని అందులో 34మంది17మందివర్కర్లు,17మందిహెల్పర్లువిధులకు హాజరైనట్లు తెలిపారు.

## గోడ్లవీటి రవిశంకర్ అభినందించిన పుట్టా సుధాకర్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భీమునిపాడు గ్రామానికి చెందిన గుడ్లవీటి రవిశంకర్ జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రజిత పథకం సాధించారు. సోమవారం దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి తో మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిరుమల తిరుపతి దేవస్థానములో చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ భీమునిపాడు గ్రామానికి వెళ్లి రవిశంకర్ ను కలిసి నీకు అన్ని విధాలుగా జాతీయస్థాయిలో ఆడేందుకు సహాయ సహకారాలు అందిస్తానని సుధాకర్ యాదవ్‌తెలిపారు. మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి బిమునిపాడు టిడిపి నాయకులు కుప్పన్న గారి రామాంజనేయులు రెడ్డి పాల్గొన్నారు.



## ఎంపి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**వేంపల్లె మేజర్ న్యూస్:** కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సూర్య పత్రిక ప్రతినిధి జీ.ఎస్ ఖదీర్, ఎన్ టివి రిపోర్టర్ చిన్న దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## తనపై అసత్య ప్రచారాలు చేయడం తగదు...

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలో సగర ఉప్పర సంక్షేమ సంఘం కళ్యాణ మండప నిర్మాణానికి శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన సొంత నిధులతో ఎర్రగుంట్ల రోడ్డులో ఉన్న ఏటి పోరంబోకు స్థలాన్ని విక్రయించే ప్రయత్నంలో అధికారులు అడ్డుకుంటే తానేఅధికారులను పంపించానని ఎమ్మెల్యే రాచమల్లు తనపై అసత్య ప్రచారం చేయడం తగదని టిడిపి రాష్ట్రనాయకులుసీ.ఎంసురేష్ నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక పిఎస్ఆర్ కళ్యాణ మండపం అన్నాక్యాంటీన్ లో సీఎం సురేష్ నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏటి పురంబోకు స్థలం ఎవరికి హక్కు లేదన్నారు అలాంటి స్థలానికి కళ్యాణ మండపం భూమి పూజ చేసేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అధికారులు అడ్డుకున్నాం న్నారు. ఆ విషయంలో తానే అధికారులను పంపించానని ఏ గుడిలో ప్రమాణం చేసిన తనకు సంబంధం లేదని ఏ గుడికి అయినా వచ్చి ప్రమాణం చేస్తానని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లుకు సూచించారు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దోచుకోవడానికి అలవాటు పడిన ఎమ్మెల్యే రాచమల్లు తెలుగు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నాడని తెలిపారు రాబోయేఎన్నికలలోవచ్చేది తెలుగుదేశం ప్రభుత్వ మేనని ఎమ్మెల్యే రాచమల్లు చేసిన అవినీతిని అంతా బయటకు తీస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి నల్లబోతుల నాగరాజు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధుల పట్ల రైతులకి అవగాహన సదస్సు



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని రాచపల్లి పంచాయతీ లోని రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం రైతులకు పశువుల వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కార్యక్రమం అన్నమయ్య జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిలై నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి పంచాయతీలోని గంగనేరు పొలిమేర పల్లె గ్రామాలలో ఆయన పర్యటించారుగతకొన్ని రోజులుగా చనిపోతున్న ఆవుల యొక్క వ్యాధి నివారణ చర్యలు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి పశువుల యజమానులకు వివరించారు మంగళవారం ఆ గ్రామంలో పశువైద్య బృందం ఆధ్వర్యంలో పశువులకు పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ శిబిరంలోగ్రామంలోఉన్నప్రతిపశువుకుఆరోగ్యపరీక్షలుచేయించుకోవాల్సి ంది గాఆయనతెలిపారుఈకార్యక్రమంలోరాయచోటిఉపసంచాలకులు మాల కొండయ్య,రామాపురంపశువైద్యాధికారిప్రవీణ్‌కుమార్‌రెడ్డిసిబ్బంది పాల్గొన్నారు.

# వాడవాడలా రామ నామం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూ కాలమానిని ప్రకారం శ్రీ మహావిష్ణువు దశావతారాల్లోని కూర్మావతారాన్ని ధరించిన రోజు, కూర్మ ద్వాదశిగా పిలువబడే పుష్యమాసం, శుక్లపక్ష ద్వాదశి రోజైన సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీరామ జన్మభూమి క్షేత్రతీర్థ, అయోధ్య లోని నవనిర్మితమైన రామమందిరంలో దేశానికే గర్వకారణంగా కనీవినీ ఎరుగని రీతిలో నీలమేఘశ్యాముడు, బాలరాముడు(రామ్ లల్లా) యొక్క ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని దేశమంతటా వాడవాడలా రామ నామస్మరణ మారుమ్రోగుతూ సంబరాలు జరుగుతున్న శుభవేళ స్థానిక గంగమ్మ దేవళం వీధి నందలి శ్రీ రామాలయంలో సీతా, లక్ష్మణ, హనుమ సమేత శ్రీరామచంద్రుల వారికి పూజలు జరిపించిన అనంతరం విచ్చేసిన భక్తాదులకుఅన్నప్రసాద వితరణ గావించిన యీ కార్యక్రమంలో గోమేధికమ్ సుదర్శన్, సి.వి.సుబ్బయ్య, ఎక్కలూరు ఆంజనేయులు, శంకర్, మాలెపాటి లక్ష్మీనారాయణ, నరేష్, శేఖర్, మునెయ్య, మురళీ తదితరులు పాల్గొని, ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అంజన్నకు ప్రత్యేక పూజలు- అన్నదానం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు నందునగరిగుట్ట లోని ఆంజనేయస్వామి గుడి నందు అయోధ్యలో జరగబోయే బాల రామ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీ వరప్రసాద్ మరియు సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి , కడప జిల్లా ప్రధాన కార్యదర్శి హిమంబి,జె సి ఎస్ ఇన్చార్జిలు పార్నపల్లి కిషోర్ మరియు చంద్రమౌళి , కౌన్సిలర్లక్ష్మీ ప్రసన్న వైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, సంపత్ నాగరాజుజై శ్రీరామ్ అంటూ పూజలు నిర్వహించి , ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోపాల్గొన్నభక్తులకుఅన్నదానంచేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో నగరగుట్ట ప్రాంత ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



## రామనామ స్మరణతో మార్మోగిన మహానంది పల్లె

## అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట మహోత్సవం



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని మహానంది పల్లె గ్రామం లోని శ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానాన్ని గ్రామస్తులంతా పచ్చని పందిళ్ళతో పూలమాలతో అలంకరించి హిందువులందరూ కలిసి శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ శ్రీరామ విజయ మహా మంత్రాన్ని 108సార్లుజపించారు. అనంతరం శ్రీరామ భజనలతో దేవాలయ పరిసరాలు మార్మోగినాయి. 500సంవత్సరాలఅనంతరంఅయోధ్యలోనిశ్రీరామ జన్మస్థానంలో బాలరాముడి ప్రతిష్ట మహోత్సవం విజయవంతం కావడంతో గ్రామంలోనివారంతాఆనందాన్నివ్యక్తంచేశారు. ఇప్పటినుండి భారతదేశమంతారామరాజ్యంప్రారంభమైందనిఇదిభారతీయసంస్కృతి సాంప్రదాయాలకునిలువెత్తునిదర్శనమని, అయోధ్యలో రామ మందిరం నిర్మాణం హిందూ సనాతన ధర్మానికి సంకేతమని గ్రామ పెద్దల అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి సామూహిక భజన కార్యక్రమాన్ని నిర్వహించినారు.

# రామ మందిరం ప్రారంభంతో పులకించిన యావత్ భారతావని

- అయోధ్యబాలరాముడి దర్శనంతో పులకించిన భారతావని
- రామ మందిర నిర్మాణం భారతీయుల కళ 500 ఏళ్ల కళ నెరవేరింది
- ఎన్నో బలిదనాలు త్యాగాల తర్వాత మళ్లీ రాముడు అయోధ్యకు తిరిగి వచ్చారు
- స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చినబాలరాముడు
- టీవీల్లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ చూసి పులకించిన భక్తకోటి









**మైదుకూరు మేజర్ న్యూస్ :** శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శంశ్రీరాముని మందిరం స్వాభిమాన సంకేతంఅయోధ్య రామమందిర హిందూ బందు సోదరులందరికీప్రారంభోత్సవంశుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ మైదుకూరు ఖండ ప్రచార ప్రముఖ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఈ సందర్భంగా తన నివాసంలో సప్తగిరి ఛానల్ విక్షిస్తూ కాషాయ ధ్వజంతో జైశ్రీరామ్ అంటూ అయోధ్య శ్రీరామ జన్మ భూమి లో నిర్మిస్తున్న నూతన మందిరం నందు బాల రాముని ప్రతిష్ట కనుమ పండుగగా దేశమంతా టీవీలలో ప్రసార మాధ్యమాలలో మొబైల్స్ లో విచిస్తూ అయోధ్య రామ మందిరం నాబూతు నా భవిష్యత్తు అన్నట్లు వేదమంత్రాలతో గుడిపై హెలికాప్టర్లలో పుష్ప వర్షం దేశమంతా ప్రతి గుడిలో వాడవాడలో శ్రీరామ భజనలతో సాంస్కృతిక కార్యక్రమాలతో మంగళ వాయిద్యాల మధ్య హెూరెత్తిన శ్రీరామనామ స్మరణశ్రీరామ రామ రామేతి. రమే రామే మనోరమేసహస్ర నామ తత్యుల్యం. రామ నామవరానమే స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చిన బాలరాముడుఅయోధ్య బాలరాముడి దర్శనంతో పులకించిన భారతావని స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చిన బాలరాముడుటీవీల్లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ చూసి పులకించిన భక్తకోటి.ఎడమ చేతిలో విల్లు, కుడి చేతిలో బాణంతో బాలరాముడి దర్శనం..చిరు దరహాసం, ప్రసన్న వదనంతో బాలరాముడి దర్శన భాగ్యంఅయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం వైభవంగా బాలరాముడి ప్రాణప్రతిష్ట అభిజిత్ ముహూర్తంలోబాలరాముడిప్రాణప్రతిష్ట. ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ప్రత్యేక పూజలు వారి ప్రసంగాలు అద్భుతం మహాద్భుతం హిందూ జీవన సంస్కృతి విధానంలో ఉట్టిపడే విధంగా పీఠాధిపతులు సాధువులు సన్యాసులు పూజారులు అర్చకుల మధ్య ముఖ్య అతిథుల మధ్య జరిగిన కార్యక్రమంతో అద్భుతం పుణ్యభూమి ధన్య భూమి ధర్మ భూమి జన్మభూమి దీనిని కాపాడవలసిన బాధ్యత మన ందరిపై ఉందని ఈ దేశం దేనివ్యామానంగా శ్రీరాముని ఆశీస్సులతో మహెూన్నతంగా ధర్మరక్షణలో నడవాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

# అంగన్వాడి వర్కర్స్ పై రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించండి

**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరిం చాలని గత 41 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చలించగపోగా వారి పై నిరంకుశంగా కర్కశంగా వ్యవహరించే పద్ధతిలో కోటి సంతకాల తో ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని ఛలో విజయవాడకి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిస్తే వారిపై ప్రభుత్వం ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు,నిర్బంధాలు చేయడాన్ని భారత ప్రజాతంత్ర యువజన డివైఎఫ్ఐ జిల్లా కమిటిగా తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు. సోమవారం నాడు అంగన్వాడి కార్యకర్తల కు మద్దతుగా అక్రమ అరెస్టులను ఖండిస్తూ జమ్మల మడుగు లోని పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖయమంత్రి జగన్మోహన్



గాంధీ విగ్రహం దగ్గర అంగన్వాడి సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న డిఓఎఫ్ఐ నాయకులు

రెడ్డి ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోలేదు అన్నారు.పాదయాత్రలో అంగన్వాడి లకు ఇచ్చిన ఒక్క హామీని కూడా గడిచిన నాలుగు సంవత్సరాలు లో అమలు చేయలేదు అన్నారు.న్యాయమైన హక్కుల కోసం గత 41 రోజులుగా అంగన్వాడి లు సమ్మె శాంతియుతంగా చేస్తుంటే ప్రభుత్వం స్పందించకుండా వారి పై ఎస్మా ను ప్రయోగించి ఉద్యోగాల నుండి తొలగిస్తాం అని బెదిరించడం దారుణం అన్నారు.కోటి సంతకాల సేకరణ చేసి తమ గోడు ప్రభుత్వానికి వెళ్ళబుచ్చుకోవడనికి విజయవాడకి వస్తె కనికరం లేకుండా ముందస్తు అరెస్టులు చేసి రాత్రి 12 గంటల సమయాలలో పోలీసు స్టేషన్ లలో నిర్బంధించి వెంటాడి అరెస్టులు చేసి ప్రభుత్వం కక్ష పూరిత వైఖరిని నిరూపించుకుంది అన్నారు. విజయ వాడ లో మహిళలు అని కూడా చూడకుండా ఈ దుర్మా ర్గంగా అరెస్ట్ చేశారు అన్నారు.ఈ చర్యను ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా వారి పై కక్ష పూరిత ధోరణితో కాకుండా అంగన్వాడి లతో చర్చలు జరిపి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతున్నాం అన్నారు.లేకుంటే రాబోవు ఎన్నికలలో ప్రభుత్వం అంగన్వాడి ల సత్తా చూడల్సి వస్తుందని ఇంటి గతి పట్టవలసి వస్తుందని హెచ్చరిం చారు.కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి తులసీశ్వర్ యాదవ్,నాయకులు మహేష్, సూరి,రాజేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అంగన్వాడి అక్కా చెల్లెమ్మలకు వేదిపులు ఎక్కువయ్యాయి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 12 నుండి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ,ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో 42 రోజుల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా వారు చేస్తున్న దీక్షలను సమ్మెళనం నీరుగాడ్చే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణంలో దీక్షాశిబిరంలోసిఐటియుపట్టణకార్యదర్శి దాసరి. విజయ్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న ఆమరణ దీక్షకు మద్దతుగా వెళ్తున్న మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని అవేదన వ్యక్తం చేశారు. 42 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ఎంతోమంది మహిళ అంగన్వాడి కార్యకర్తలు ప్రాణాలకు సైతం తెగించి ఉద్యమం చేస్తుంటే ఈ ఉద్యమాన్ని ఆపే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు ఈ సమ్మెలో దాదాపు చాలామంది అంగన్వాడి కార్యకర్తలు చనిపోయిన కూడా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఈ అక్కా చెల్లెలు అని చెప్పిన ఈ జగన్మోహన్ రెడ్డిఇవాళ అంగన్వాడి అక్కా చెల్లెమ్మలు చనిపోతుంటే చూస్తూ ఊరుకున్నాడే తప్ప కనీస వేతనం అడుగుతుంటే ఉద్యో గాల నుంచి తొలగిస్తామని బెదిరింపులు చర్యలు పాల్పడుతున్నా దని ఇలాంటి బెదిరింపు చర్యలకు మేము భయపడ మని ధైర్యంగానే అంగన్వాడి వర్కర్లు దీక్షలు చేస్తుంటే ఎక్కడికక్కడ వారిని నిర్బంధించడం ఈ సమ్మెను ఆపాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కనీసం మహిళా పోలీసులు లేకుండా మగ పోలీసుల ద్వారా ఆడ వాళ్ళ పైన చేతులు వేసి పోలీస్ వ్యాన్లు ఎక్కించడం, స్టేషన్లకు తరలించడం ఎక్కడి న్యాయమని ప్రశ్ని స్తున్నారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఈ రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన అంగన్వాడీ వర్కర్ల యొక్క పాపం కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు. జీవో నెం-2 తెచ్చి ఎస్మా ప్రయోగించడం దారుణమని ఆ జీవో అంగన్వాడి వర్కర్స్ కార్యకర్తలకు వర్తించదని తెలిపారు.అంతేకాకుండా



మొన్న రాజ్యాంగం రచించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎలా ఏ విధంగా ఆవిష్కరించారు రాజ్యాంగం తెలిసి ఆవిష్కరించారా తెలియక ఆవిష్కరించార అని తెలిపారు. మహిళల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరింది అనడం ఇదే నిదర్శనం. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా ఇంటికి వెళ్లడం ఖాయమని తెలిపారు. ఈకార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ, లక్ష్మీదేవి , కులాయమ్మ , విద్యార్థి యువజన సం ఘల బాధ్యుడు వినయ్ కుమార్ సిఐటియు ఆటో స్టాండ్ అధ్యక్షుడు ఆదాం అంగన్వాడి వర్కర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయహో బిసి కార్యక్రమం



**జమ్మలమడుగు, మేజర్ న్యూస్**: బిసిల సమస్యలపై క్షేత్ర స్థాయిలో వెలికితీసే కార్యక్రమం జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం కార్యాలయంలో జరిగి



ంది. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నంద మూరి తారక రామారావు,ప్రస్తుత దేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బిసిలకు తగిన ప్రాముఖ్యత ఇస్తున్నారని,వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ బిసిల పట్ల చిత్తశుద్ధి చూపారని అన్నారు.సైకో జగన్ మాత్రం బిసిలను పట్టించుకోకపోగా ఒక్క మేలు కూడా చేయలేదని అన్నారు. బిసి లందరూ ఏకమై సైకో జగన్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు సంబంధించిన అన్ని కులాలు సైకో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి కొండయ్య,బిసి సెల్ కార్యదర్శి సూర్య పెద్దిరాజు,బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల కొండయ్య,బిసి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రామనామ సంకీర్తన



సీతా రామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**నందలూరు మేజర్‌న్యూస్ :** సుమారుగా 500 సంత్సరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగు తున్న శుభ సందర్భంగా మండలంలోని నందలూరు గ్రామపంచాయతీలో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం యంబలూరు అనిల్ కుమార్, శ్రీను, జి. సి. సుబ్బరాయుడు, పల్లె నాగ మోహన్, రామచంద్ర ఆధ్వర్యంలో సీత రామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూలతో అలంకరించి అభిషేకం అభిషేకం నిర్వహించారు. అనంతరం రామ నామ సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రామనామ సంకీర్తన గావించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



రామ నామ సంకీర్తనలు ఆలపిస్తున్న మహిళలు

# లింగాల మండల వ్యాప్తంగా శ్రీ సీతారాముల గ్రామోత్సవాలు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలం లోని అన్ని గ్రామాల శ్రీ రామాలయాలలో శ్రీ సీతారాముల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు శ్రీ సీతారాములను గ్రామాలలో గ్రామోత్సవాలు నిర్వహించారు. అలాగే కోలాటాలు తాళాల భజనలతో అంగరంగ వైభవంగా స్వామివారిని ఊరేగింపు మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవాలలో పిల్లల సందడిగా జైశ్రీరామ్ జెండా పట్టుకుని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నామముతో గ్రామమంతా తిరుగుతూ సందడిచేశారు.ప్రతిఇంటశ్రీఅయోధ్య రామ మందిర అక్షింతలుప్రతిఒక్కఇంటికిపంపిణీచేశారు ప్రతి ఒక్క రూ అక్షింతలు తలపై చల్లుకొని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్అనేనామముతోస్వామివారిని దర్శించుకున్నారు.





# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలను అత్యధిక ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.నిర్ణీతగడువులోపు అర్జీదారుడు సం తృప్తిచెందేలా అర్జీలను నాణ్యతగా పరిష్కరిం చాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాల న్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.పింఛన్ ఇప్పించండి సారూ....వీరబల్లి మండలం పెద్దివీడుకు చెందిన సి.వెంకటలక్షుమ్మ 73 ఏళ్ల వృద్ధురాలినైన తనకు ఎలాంటి ఆధారం లేదని, వృద్ధాప్య లేదా వితంతు పెన్షన్ మంజూరు చేయించవలసిందిగా విన్నవిస్తూ జాయింట్ కలెక్టరుకుఅర్జీసమర్పించారు.ఈ స్పందన కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సీత రాములు నూతనద్వాజ స్థంభంకార్యక్రమంలోపాల్గొన్న గుంతకల్ రైల్వే బోర్డు మెంబెర్ తల్లెం.భరత్ కుమార్ రెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, ఏపియండీసి మైనింగ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ నందు సీత రాములు స్వామి వారి దేవాలయంలో ఏపియం డీసిసిపిఒ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సీత రాములు స్వామి వారి దేవాలయంలో నూతన ద్వాజ స్థంభం మరియు హెూమం కార్యక్రమంలో పాల్గొని శ్రీ రాముల స్వామి వారి దర్శనం చేసుకున్న గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ చిత్తూరు జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ తల్లెం.భరత్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్య లో శిల ప్రతిష్ట రోజే ఇక్కడ కూడ ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో ఏ పి యం డీ సిసిబ్బంది అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రం రావణకష్టా నడుస్తా ఉంది

– అయోధ్య రామమందిర జన్మభూమి ప్రాణ ప్రతిష్టకు నోచుకోని రాష్ట్ర ప్రభుత్వం

– ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మైదుకూరుఖండ ప్రచార ప్రముఖు భూమిరెడ్డి రవి కళ్యాణ్

**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మైదుకూరుఖండ ప్రచార ప్రముఖు భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ,శ్రీ అయోధ్య శ్రీరామ జన్మభూమి బాలరాముడు ప్రాణప్రతిష్ఠ మహోత్సవం దేశ విదేశాలలో అంగరంగ వైభవంగా దేదివ్య మౌనంగా జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అటు విద్యాసంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఇవ్వకుండా నిమ్మకు నేరెక్కినట్లు వ్యవహరిస్తుంది.




అయోధ్య రామమందిర జన్మభూమి ప్రాణ ప్రతిష్టకు నోచుకోని రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకమా, కేంద్రానికి వ్యతిరేకమా లేక దేశానికి వ్యతిరేకమాదేశమంతా పండుగ వాతావరణ సంతరించుకుంటే విద్యాసంస్థలకు సెలవులు లేవు ప్రభుత్వ కార్యాలయంలో సెలవులు లేవు ఎవరు అవసరానికి సంక్రాంతి తర్వాత మూడు రోజులు సెలవు ఎందుకు ఇచ్చారు. రామ మందిర నిర్మాణ సమయంలో సెలవు ఇవ్వక పోవడానికి గల అంతరాయం ఏమిటని నందీశ్వర శాపం వల్ల రావణాసునికి ఏ గతి పట్టిందో రామకార్యంపై దేశ హిందువులకు వ్యతిరేకమైతే రాష్ట్ర ప్రభుత్వానికి అదే గతి పడుతుందని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.

# అయోధ్యలో జరిగే శ్రీ పట్టాభి రామ కళ్యాణ మహోత్సవానికి ఓ ప్రత్యేకత...



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో స్థానిక సెయింట్ ఆంటోనీస్ పాఠశాల యాజమాన్యంరాజశేఖర్‌రెడ్డి ప్రభావతి ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో హనుమాన్ రూపంలో కలసపాడు మండల పురవీధుల గుండా రామనామ సంకీర్తనలు చేసుకుంటూ కులమతాలకు అతీతంగా భారతీయ సంప్రదాయ పద్ధతిలో రామనామ స్మరణ చేసుకుంటూ కోలాట భజనలతో ప్రజలను ఆకట్టు కొనే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మొదట ఈ కార్యక్రమాన్ని సెయింట్ ఆంటోనీ పాఠశాల నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా అన్ని రామమందిరాలను దర్శిస్తూ రామనామ జపంతో కలసపాడు పట్టణం అంతా లక్ష్మీ సప్లయర్ సౌండ్ సిస్టంతో సురేష్ ఆధ్వర్యంలో డీజే కోలాటంతో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డిని కలసపాడు వేదాంత శాస్త్రులు రమణయ్య , చెముదురి నాగేశ్వరరావు, రాంబాబు, బంగారు కొట్టు ఈశ్వర్ రెడ్డి , లక్ష్మీ సప్లైస్ సురేష్ అందరు కలిసి సన్మానం చేశారు.



# అయోధ్యలో శ్రీ బాల రాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా, వైకోట గ్రామస్తులు పంతగానికి ఆహ్వానం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం, సోమవారం అయోధ్యలో రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా, ఓబులవారిపల్లి మండలం వై.కోట గ్రామస్తుల ఆహ్వానం మేరకు స్థానిక రామాలయంలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ , సూర్య ప్రకాష్ నాయుడు దళిత నాయకులు కూని చంద్రయ్య , దినేష్ నాయుడు హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అబిమానులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల తొలగింపు అన్యాయం

-ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమం చేస్తున్న అంగన్వాడీలను విధులనుండి తొలగించడం అన్యాయమని ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్ పి.రమణారెడ్డి పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు జరిగిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వాలు కార్మికుల,ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, పంతానికి పోయి వారిపట్ల నిరంకుశంగా వ్యవహరిం చడం తగదన్నారు. ధరలు ఆకాశాన్నం టుతున్న ప్రస్తుత తరుణంలో చాలీచాలని జీతాలతో వారు ఎలా బ్రతుకులు వెళ్లదీస్తారో ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలకు లేదా?అని ప్రశ్నించారు. నెలకు రూ.11,500లు ఏ మూలకు సరిపోతాయో ఆలోచించాలన్నారు. ఇచ్చిన హామీమేరకు మాత్రమే వారు జీతాలు పెంచమని అడుగుతున్నారు తప్ప,వారేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదన్నారు.అలాగే పదవీవిరమణ చెందిన తరువాత గ్రాట్యుటీ ఇచ్చి,వారి కుటుంబాలకు ఆర్థికభరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకుని, వారి సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ కన్వీనర్ వాకా చంద్రశేఖర్, రాష్ట్రకౌన్సిలర్లు రామక్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం,రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి,కోకన్వీనర్ రమణ,జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు,పుల్లారెడ్డి,,రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, మండలశాఖల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు,కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి ఎంపీ విరాళం



**చక్రాయపేట మేజర్ న్యూస్ :** చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో ఆదివారం కడప పార్లమెంటు సభ్యులు శ్రీ వై.ఎస్. అవినాష్ రెడ్డి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 18 లక్షల రూపాయలు విరాళం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డికి అందించారులి. ఈ మొత్తం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళమన్నారు. గతంలోకూడా ఒక అభిమానిద్వారా 5 లక్షల రూపాయలు ఇప్పించారు. క్షేత్రానికి చేరుకున్న ఎంపీ గారికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజా స్వామి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందజేయడం జరిగింది. తర్వాత అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శుభవేళ క్షేత్రోత్సవములో భాగంగా, సీతా రాములచిత్రపటం ప్రతిష్టించిన రథాన్ని శ్రీ అవినాష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. భక్తాదులు జై శ్రీరామ్ నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలోఆలయ సిబ్బంది భక్తులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం ఓ అపూర్వఘట్టం

– విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అయోధ్య రామాలయంలో సోమవారం బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగే సమయాన్ని దేశ ప్రజలంతా స్వాగతించడం అపూర్వ ఘట్టమని విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు కితాబునిచ్చారు.విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆవరణలో స్క్రీన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు లైవ్ ద్వారా అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవాన్ని తిలకింపజేశారు.ఈ సందర్భంగా విజయ భారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ దేశ ప్రజలు శ్రీరాముడి కృపాకటాక్షాలతో సుఖ,సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఊరు,వాడ అందరూ విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం తిలకించడం,ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ప్రపంచం మొత్తం దేశం వైపు చూస్తోందన్నారు.కుల,మతాల కతీతంగా ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలలో పాలుపంచుకోవటం దేశ సమైక్యత,సమగ్రతకు నిదర్శనమన్నారు. దేశంలోని ప్రజలే కాకుండా ప్రపంచంలోని అన్ని మతాలు, కులాలు రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వీక్షించడం ఎంతో శుభపరిణా మన్నారు. అయోధ్య రామాలయం కోసం ప్రాణా త్యాగం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అయోధ్య రామాలయ నిర్మాణంలో తెలుగు వారు పాలుపంచుకోవటం సంతోషంగా ఉందని,సీతమ్మ వారికి తెలుగు వారు ప్రత్యేకంగా అయోధ్య రామాలయం,



రామాయణ ఇతి వృత్తాంతంతో కూడిన వస్త్రాలు నేసి ఇవ్వడం,ప్రపంచంలోని హిందువులు అందరూ ఆరాధించే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వెలసిన తిరుమల శ్రీవారి రెండు లక్షల లడ్డులు ప్రత్యేకంగా అందించడం సంతోషంగా ఉందని, అయోధ్య రామయ్య గుర్తింపుగా 25 దేశాలలో స్టాంపు ముద్రించడం ఎంతో గర్వకారణమన్నారు.



# వెంకటాపురం గ్రామంలో శ్రీరాముడు శోభా యాత్ర

**పులివెందుల మేజర్ న్యూస్ :** 500 సంవత్సరాల భారతీయుల కోరిక అయిన అయోధ్య లో రామ మందిర నిర్మాణం నేర వేరిన వేళ స్థానిక వెంకటాపురం గ్రామం లో సింగిల్ విండో ప్రెసిడెంట్ నన్నేని ఆంజనేయులు నాయుడు , మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి ఆధ్వర్యం లో ఘనంగా శ్రీరాముడి శోభా యాత్ర ,ఈ కార్యక్రమం లో మహేంద్ర నాయుడు, వెంకటసాయి నాయుడు,రమేష్ నాయుడు,ఉపేంద్ర నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.



# బెంగళూరు బస్టాండులో మార్మోగిన శ్రీరామ నామస్మరణ

– బిజెపి నేత పూల నాగరాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని మదనపల్లి పట్టణం,స్థానిక బెంగుళూరు బస్టాండు శ్రీరామ నామస్మరణతో మార్మోగింది.అదేవిధంగా బిజెపి నాయకులు పూల నాగరాజు ఆధ్వర్యంలో ప్రజలు,భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,నాయకులు బర్నేపల్లి రవికుమార్,కృష్ణయ్య వర్మ,కోరముట్ల వెంకటేష్, కోసూరి జగదీష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు,పేదలకు, ప్రయాణికుల కు అన్నదానం చేసి,శ్రీరాయుడి గొప్పతనాన్ని చాటి చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో భారత ప్రధాని నరేంద్ర మోదీ విగ్రహ ప్రతిష్ట గావించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.దేశంలో యావత్తు ప్రజానీకం నేడు నిజమైన పండుగను ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో జరుపుకోవడం హిందూ సంస్కృతికి అద్దం పట్టిందని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామ భక్తులు,శ్రీరామ సేవకులు పాల్గొన్నారు.



# 3న మదనపల్లిలో బహుజన రాజ్యాధికార సదస్సు

– బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వచ్చే నెల ఫిబ్రవరి 3వ తేదీన బహుజన సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించినట్లు బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెలగౌతమ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మదనపల్లి అసెంబ్లీకి సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మదనపల్లి బీఎస్పీ నాయకులు హాజరవుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశం మదనపల్లెమిషన్ కాంపౌండ్ వద్ద గల సి.యస్.ఐ జె.సి.యం కమ్యూనిటి హాల్ నందు ఫిబ్రవరి మూడో తేదీన ఉదయం 10 గంటలకు జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్,బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతిరాష్ట్రనాయకులుహాజరవు తున్నట్లు ఆయన తెలిపారు. బహుజన రాజ్యాధికార సదస్సు రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కనుక బిఎస్పీ మదనపల్లి నాయకులు అందరూ కష్టపడి పనిచేసి సమావేశాన్ని విజయవంతం చేయడానికికృషిచేయాలని తెలియజేశారు.అదేవిధంగా మదనపల్లి బహుజనులకు ప్రజానీకానికిబహుజనరాజ్యాధికారసదస్సుకుతరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఎస్పీ మదనపల్లి నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగా సీతారాముల శోభాయాత్ర, కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**
ధర్మ స్వరూపుడైన శ్రీ రామచంద్రుడు ఉదయించిన అయోధ్య నగరంలో భగవాన్ బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో రాజంపేట పట్టణంలో శ్రీరామ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో రైల్వే కోడూరు రోడ్డులోని శ్రీ వాసవి మాత వనము జమ్మి చెట్టు నుండి ప్రారంభమైన శోభాయాత్ర పాత బస్టాండు ఆర్ అండ్ బి బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, నూనె వారి పల్లె రోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా తిరిగి వాసవీ మాతవనానికి చేరుకుంది. అదేవిధంగా మన్నూరు రామభక్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి వద్ద నుంచి మరొక శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలకు కి పార్టీలకతీతంగా నేతలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శోభాయాత్రలో పాల్గొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో రాజంపేట భక్తి పారవశ్యంలో మునిగి తేలాడింది. శోభాయాత్రకు హాజరైన వారందరికీ ఐ. పాత బస్టాండ్ లోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా సరహరి అన్న ప్రసాదాలను అందజేసే ఆకలి దప్పులను ఒకి తీర్చారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు సుమేర్ సింగ్ సాలంకి, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యా ల చంగల్ రాయుడు, టిడిపి అ, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, ఏఐటిఎస్ వైస్ చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్ నాయుడు, పోతుగుంట నాగేశ్వర నాయుడు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు, బొల్లా శ్రీనివాసుల నాయుడు, జిల్లా అధ్యక్షులు పాకల ప్రభాకర్, కార్యదర్శి రెడ్డయ్య రాజు, కోశాధికారి తుంగా వెంకటరమణారెడ్డి, దీనేపల్లి చంగయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధే సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు పబ్బిశెట్టి సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ తదితరులు శోభా యాత్రలో పాల్గొని సీతారాములకు పూజలు చేశారు. ఆదేవిధంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతి నిధులు, ఆర్య వైశ్య నాయకులు, శ్రీ రాఘవేంద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య వివాహ సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు, ఇస్కాన్ భక్త బృందం, శ్రీవారి భక్త సేవా సమితి ప్రతినిధులు, భగవాన్ గీత సేవా సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, సరస్వతీ విద్యా మందిరం విద్యార్థులు, వివిధభక్త బృందాలు, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, మహిళలు, రాజస్థానీ మార్వాడి సంఘం యువకులు రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శోభాయాత్ర ఆద్యంతం శ్రీరామ నామ స్మరణలు, కోలాటాలు, ఆనంద్ ఆర్ట్స్ శివాజీ ఆర్ట్స్ వారి కర్ర సాము, భక్త బృంద హరినామ సంకీర్తనలు, గోవింద నామ స్మరణలు, జానపద గేయాలు, భక్తి గీతాలతో అత్యంత వైభవంగా సాగింది.

## రామనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు



**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో శ్రీరాముల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలోనూ శీ రామ నామస్మరణతో సోమవారం మారు మోగినయు బిక్కవాండ్లపల్లి లో నూతన ఆలయానికి కలశ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని రామాలయంలో సీతారామ లక్ష్మీ న ,ఆంజనేయ స్వాములకు వివిధ పుష్పలతో అలంకరించి వేదమంత్ర లతో ప్రతేక పూజలు నిర్వహించారు, అలాగే అన్నదానం నిర్వహించారు, సాయంత్రం సమయంలో మంగళ వాయిద్యాలు,బాణాసంచా వేడుకలుతో భజన భక్తులు పాటలు గానం చేస్తూ వివిధ పురవీధుల్లో సీతారాముల, లక్ష్మ న స్వాములను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మణికంఠ శర్మ, అధిక స సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన శ్రీ రామస్మరణ

### రామనామంతో హెూరెత్తిన సంకీర్తన క్షేత్రం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా ఎక్కడ చూసినా,ఏమి విన్న అంతటా రామజపమే అంతా శ్రీరామ నామ సంకీర్తనె వినబడింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలోని రామాలయాలలో పూజించి తెచ్చిన కళశాలు చెన్నూరులోని శ్రీ సీతారామనామ సంకీర్తన క్షేత్రంలోకి తెచ్చి అక్కడ కలశపూజ చేశారు. అంతకు ముందుగా హెూమం,అభిషేకం నిర్వహించారు. సంకీర్తన క్షేత్రంలోకి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం రామ స్మరణతో హెూరెత్తి కిక్కిరిసిపోయింది. అక్కడే ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ పై అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని చూసి భక్తులుజై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. రామాలయ కమిటీ వారుప్రాణ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



## శివోహం ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామ జన్మభూమి లో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవం నేపథ్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామ భక్తులకు, ప్రజలకు, శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు దాదాపు 800 మందికి అన్నదానం కల్పించడం తనకు సంతోషకరమన్నారు. తాను, తన కుటుంబ సభ్యులతో పాటూ మూలే శ్రీనివాసుల రెడ్డి మూలే శ్రీనివాసుల రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఏకేరాజు ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అనే నినాదంతో యువత ర్యాలీ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** అయోధ్య నగరంలో బాల శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ సందర్భంగా సుండుపల్లి మండల కేంద్ర పురవీధుల్లో ఏకే రాజు ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్ అనే నినాదంతో వైభవంగా ర్యాలీని నిర్వహించారు. కృష్ణానగర్ రామాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, మండల నడిబొడ్డు నుండి సబ్ రిజిస్టర్ ఆఫీస్, కంపల్లి, ఎమ్మార్వో ఆఫీస్ వరకు అలాగే కోమటి బజారు నుండి శివాలయం, పోలీస్ స్టేషన్ వరకు అలాగే శారదా స్కూల్ నుండి రామాలయం వరకు దిగ్విజంగా కాక్షాయ కండువాలను వేసుకొని జండాలను పట్టుకొని శ్రీరాముని నినాదముతో సుండుపల్లి మండల కేంద్ర పురవీధిలో ఉండే ప్రతి శ్రీరాముని భక్తుడు భక్తి పరవశం అయ్యే విధంగా కాలినడకన శ్రీరాముని నిదానంతో ఘనంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి మాజీ సర్పంచ్ యర్రపు రెడ్డి జయమ్మ, అలాగే జగదీశ్వర్ స్వామి ర్యాలీలో పాల్గొని జైశ్రీరామ్ అని నినాదాలు చేస్తూ ర్యాలీని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీరామ ఆలయాల్లో పూజలు

### భక్తులకు పానకం వడపప్పు పంపిణీ -101 టెంకాయలు కొట్టిన యన్. జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామ దేవాలయాల యందు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు,భక్తులు మాట్లాడుతూ అయోధ్య పుణ్యక్షేత్రంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన చారిత్రాత్మకమన్నారు. ఇం దుకు విశేష కృషిచేసిన కొందరిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ప్రతి నిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యా ప్తంగా గత వారం రోజుల నుంచి శ్రీరామనవమి ఉత్సవాలను తలపించేలా పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాలలో తమ వంతుగా భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. మండల కేంద్రమైన దువ్వూరు తో పాటు గుడిపాడు, కానగూడూరు, ఇడమడక, నారాయణపల్లె, చిన్నసింగన పల్లె, అన్నపు శాస్త్రి పల్లె ,సంజీవరెడ్డి పల్లె,పెద్దజొన్నవరం, చల్లబసా యపల్లె, గొల్లపల్లె,మనేరాంపల్లె, మదిరే పల్లె, నీలాపురంతదితరగ్రామాలలోని సీతారాముల ఆల యాలయందుఉదయంనుంచి పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారు. చాలా గ్రామాలలో కోలాటం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్న సింగన పల్లె గ్రామంలో శ్రీరామాలయం నందు పెద్ద ఎత్తున కోలాటం నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



## రాముడిని ఆదర్శంగా తీసుకొని జీవించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాముడిని ఆదర్శంగా తీసుకొని జీవించాలని రిటైర్డ్ ఎంఈఓ కేశవ రెడ్డి సూచించారు. స్థానిక వెంకటేశ్వర్ల పేట లోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం నందు సోమవారం అయోధ్య రామ మందిరములో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా డాక్టర్ వరుణ్ కుమార్, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ కేశవ రెడ్డి పాల్గొని శ్రీరామ పట్టాభిషేకం చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో మన జీవిత కాలంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టించడం మన పూర్వ జన్మ సుకృతం అని తతెలియచేశారు. ఇది అందరూ ఆనందించ దగిన విషయం అని తెలియచేశారు. అనంతరం ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామమందిర ప్రారంభం హిందు మతానికి సంబంధించిన విషయం కాదని, అంతరించి పోతున్న భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పునరుజ్జీవనం కాగలదని తెలిపారు. రిటైర్డ్ ఎంఈఓ కేశవ రెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మొగలుల కాలం లో బాబర్ అనే వ్యక్తి పరిపాలన కొనసాగింది, మన హిందువుల ఐక్యతతో మన హిందువులందరూ పోరాడి ధర్మబద్ధంగా, న్యాయ బద్ధంగా అయోధ్యలో రాముడి జన్మ జరగడం, జీవన విధానం కొనసాగడం, వివాహం జరగడం వంటి అనేక సాక్షాల ఆధారంగా నిరూపించడం జరిగిందని వివరించారు. దీని కారణంగా మనం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరగడం ఎంతో ఆనందకరమన్నారు. రాముడిని ఆదర్శంగా తీసుకొని జీవించాలని సూచించారు.

## రామ ప్రతిష్ఠ సందర్భంగా ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే ఆలయాలలో పూజలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీరామ జన్మభూమి క్షేత్రతీర్థ, అయోధ్య లోని నవనిర్మితమైన రామమందిరంలో దేశానికే గర్వకారణంగా కనీవినీ ఎరుగని రీతిలో బాలరాముడు(రామ్ లల్లా) ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అర్చకులు ఆలయమర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్‌ఛైర్మన్‌భీమునిపల్లిలక్ష్మిదేవినాగరాజు, వైసీపీ రా ష్ట్రఅదనపుకార్యదర్శిపోరెడ్డినరసింహారెడ్డి,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.



## 500 ఏళ్ళ నాటి రామమందిరం కల నెరవేరింది

### – మల్లు శివారెడ్డి అన్నదానం, 1000 మందికి వస్త్ర దానం

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** అయోధ్యలో నూతన రామ మందిరం ప్రారంభం సందర్భంగా సుం డుపల్లెలో వస్త్రదానం,అన్నదానం కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు శివారెడ్డి,మల్లు చంద్రమ్మతో పాటు కుటుంబ సభ్యులు,కుమారులు డాక్టర్ మల్లు చెన్నారెడ్డి,డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి,మల్లు సత్యనారాయణ రెడ్డి, కూతురు శివరంజనిరెడ్డిలు ఘనంగా నిర్వహిం చారు సోమవారం మండల కేంద్రానికి సమీ పంలోని బైరాగుట్ట దగ్గర శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతేక పూజలు చేశారు అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట మహెూ త్సవం సందర్భంగా వేయి మందికి పైగా వస్త్రాదానం, అన్నదానం,నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్రం కాదు దేశం కాదు ప్రపంచమే గర్వించదగ్గ శ్రీ రామ మందిరం నిర్మాణాన్ని అయోధ్యలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించడంతో అయోధ్యతో పాటు దేశమంతా రామమయంగా మోగిందన్నారు ఈ కార్యక్రమంలో మల్లు శివ రెడ్డి కుటుంబ సభ్యులు విరమల్లయ్య నాయుడు, పాల్గొన్నారు



# రామేశ్వరంలో విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామ చంద్రుల వారి స్వహస్తములతో ప్రతిష్టించబడిన సైకత శివలింగము కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రము అయి నటువంటి శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వరస్వామిదేవస్థానం రామేశ్వరంలో సోమవారం అయోధ్య రామ మందిరం విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ ముక్తి రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 8 గంటలకు గోమాత పూజతో మొదలుకొని, శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ దేవతా మూర్తులకు అభిషేకము ఉత్సవ విగ్రహ దేవతామూర్తులకు పంచామృతాభిషేకం తదుపరి సామూహికంగా హనుమాన్ చాలీసా మరియు శ్రీమద్ భగవద్గీత పారాయణము నిర్వహించబడినది. అయోధ్యలో విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగే కార్యక్రమం అంతయు దేవస్థానం నందు ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్ నందు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు దాదాపు 800 మంది భక్తాదులందరికి అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 4 గంటల నుండి శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ మూర్తుల శోభా యాత్ర 108 మంది మహిళలచే 108 కళశములతో స్వాగతం పలుకుతూ స్థానిక మహిళలచే కోలాట నృత్యము, తాళాల భజనలతో, మేళ తాళాల నడుమ రామేశ్వరం పురవీధుల నడుమ అంగరంగ వైభవంగా జై శ్రీరామ్ నినాదములతో శోభా యాత్ర నిర్వహించారు. శోభా యాత్ర అనంతరం 108 కలశములలోని పవిత్ర జలములతో శ్రీ కాశీ హనుమత్ లింగేశ్వర స్వామి శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి వార్లకు అభిషేకము నిర్వహించారు.

# మానవత్వం చాటుకున్న బీజేపీ నేత

**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో కాలికి గాయమైన గోవును చూసి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్ గమనించారు. అనంతరం స్థానిక పశు వైద్యాధికారి డా.రాజారామ్ ను పిలిపించి గోవుకు అవసరమైన వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ మూగ జీవాలను కాపాడడం మానవుని ప్రధాన లక్ష్యంగా ఆలోచించాలన్నారు.కార్యక్రమంలోపంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.



# శ్రీరాముల వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జై శ్రీరామ్ ఆకారంలో విద్యార్థులు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని శ్రీరాముల వారి ఆలయాల్లో సోమవారం వేద పండితులచే ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అయోధ్యలో బాలరాములవిగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామాల్లో వెలసిన ఆలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామాల్లో ఊరేగించారు .జై శ్రీరామ్ నినాదాలతో దేవాలయాలు మారు మ్రోగాయి. అయోధ్య రామ మందిరం ప్రారంభం సందర్భంగా స్థానిక శ్రీ శారద స్కూల్ విద్యార్థులు శ్రీ రామ్ ఆకారం అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం నుండి గ్రామాలలో ప్రతి ఇంట ప్రత్యేక దీపాలను వెలిగించి ప్రతి కుటుంబ సభ్యులు జైశ్రీరామ్ అంటు రామ భజనలు చేశారు.

# సర్వం జగత్ రామమయం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్** : అయోధ్య రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలో విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో సీతా,రామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల గ్రామోత్సవం వైభవంగా జరిగింది.సోమవారం మండలంలోని పల్లెలు,వీధులు రామమయమయ్యాయి. ఇందులో భాగంగా ప్రతి రామాలయాన్ని ఆయా గ్రామస్థులు శుద్ధి చేసి మామిడి తోరణాలతో అలంకరించి సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు అభిషేక పూజలు చేసి పట్టు వస్త్రాలు,ప్రత్యేక పూల మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. చింతకుంట వాండ్లపల్లి నుండి లక్కిరెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి హిందూ ధర్మాన్ని చాటారు.ఈ సందర్భంగా విశ్వహిందూ ధర్మకర్తలు కృష్ణ,నూకల రవీంద్ర, రామకృష్ణలు మాట్లాడుతూ అయోధ్యలో మళ్లీ శ్రీరాములు వారు వెలసి హిందూ ధర్మాన్ని చాటారన్నారు. ప్రతి గ్రామంలో శ్రీరాముని పాదుకలు అక్షింతలు ప్రతి గృహానికి అందాయని,ప్రతి హిందువు అయోధ్యకు వెళ్లి శ్రీరాముని దర్శనం చేసుకోవాలని కోరారు.12:30 నిమిషాలకు యావత్ భారతావని శ్రీరాముని ఉత్సవాలు జరుపుకున్నాయన్నారు. అనంతరం అన్నదాతలు కొండూరు వెంకటరామరాజు, పోలీసు గంగరాజు, చంచర్ల ఆంజనేయులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రాములవారి గుడిలో వెయ్యిన్ని ఒక దీపం

### ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు..



**వల్లూరు మేజర్‌న్యూస్** : అయోధ్య రామ మందిరంలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామం ఎస్సీ కాలనీలోరామునివారి గుడిలో వెయ్యిన్ని ఒక దీపం వెలిగించి జైశ్రీరామ్ అని తెలిపారుగ్రామంలోనిమహిళలు చిన్న పిల్లలుపెద్దఎత్తునపాల్గొని ఒక పండుగలాగాప్రతిష్టవిశిష్టతను తెలిపారు, రామునికిప్రత్యేకపూజలు నిర్వహించారు..



# చరిత్రాత్మక దర్గా ధ్వజారోహణం

### 185వ గంధము ఉరుసు..



**కడప బ్యూరో మేజర్ న్యూస్** : కడప నగరం రవీంద్రనగర్ లో 185 వ సంవత్సరం నుండి వెలిసివున్న హాజరత్ సయ్యద్ షా గౌస్ శర్మద్ ఖాద్రి చారిత్రాత్మక దర్గా గంధము ఉరుసు కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని కడప ఇలియాజ్ భాషా ఖాదిరి అన్నారు. దర్గా ధ్వజారోహణం లో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతు రవీంద్రనగర్ హుజ్రా మసీదు,దర్గా రెండు ఒకే కాలానికి చెందినవి అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనసుకు ప్రశాంతత,శరీరానికి ఆరోగ్యం కలుగుతుందన్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి మీడియాతో మాట్లాడుతు ఈ నెల 25 వ తేదీ గురువారం గుందోత్సవంతో ప్రారంభమయ్యే ఊరుసు ఉత్సవాలు 26 వ తేదీ శుక్రవారం రాత్రి అన్నదాన కార్యక్రమం తహలీల్ శనివారం ఫాతెహా కార్యక్రమంతో ముగిస్తాయన్నారు. హిందు ముస్లిం సోదరులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయూబ్ ఖాన్,ఖూన్ ప్రతినిధులు సునార్ కరీముల్లా, అలీంబాష,,పర్వేజ్‌కూల్ డ్రింక్ నాసిర్,నాయబ్ రసూల్,భక్తులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో మార్మోగిన శ్రీరామ్ నామస్మరణం



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో బాల రాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం బి. కొత్తకోట మండలంలో శ్రీరామ్ నామ స్మరణం తో ఆలయాలు మార్మోగాయి. సోమవారం బి. కొత్తకోట పట్టణంలోని రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగింపుగా జ్యోతి బస్టాండ్, బెంగళూరు రోడ్డు, పీటీఎం రోడ్డు, దిగు బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలంలోని గట్టు గ్రామంలో అయోధ్యలో బాలరాముని విగ్రహప్రతిష్టసందర్భంగాఆటోయూనియన్‌నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రజలు వైభవంగా పండుగ వేడుకలను జరుపుకున్నారు.

# శ్రీరాములును దర్శించుకున్న టిడిపి నేత సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి, మేజర్ న్యూస్:** గాలివీడు రోడ్డులోని యలక్కాయ చెట్టు దగ్గర వెలసిన రామాలయంలో,కె రామాపురం లోని రామాలయంలో, 34 వార్డు ఎగువఅబ్బవరం కాలనీ లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేత ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ పవిత్రమైన ఓకే రోజు ఇన్ని రామాలయాలలో పూజలు నిర్వహించడం, శ్రీ రాముడి నీ దర్శించుకోవడం పుణ్యప్రదం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, ప్రముఖ రంగస్థలం కళాకారుడు మార్కాపురంవెంకటేశ్వర్లు(చిట్టి),రామాంజి,సీను,రావి, తదిరులు పాల్గొన్నారు.



# అంతా రామమయం

**కొండాపురం మేజర్‌న్యూస్:** అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కొండాపురం మండలంలో గ్రామ గ్రామాన భజనలు కోలాటాలు గ్రామోత్సవాలు భాజా భజంత్రీల తో అంగరంగ వైభవంగా అన్ని గ్రామాలలో ఉత్సవాలు నిర్వహించారు అనంతరం ఆయా గ్రామాల్లోని సీతారామలక్షణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించారు అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు కొండాపురం పట్టణంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలోనూ జరిగిన పూజల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు అక్కడ దాదాపు 2000 మందికి భోజనం ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు తిమ్మాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా పూజలు జరిగాయి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు లావునూరు తాళ్ల ప్రొద్దుటూరు దత్తాపురం గ్రామాల్లో కూడా బైక్ ర్యాలీలో కోలాటాలు నిర్వహించారు మండలంలో అన్ని గ్రామాలు కాషాయవరణపు జెండాలతో అంతా రామమయం అనిపించింది

# అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ట ఓ మహోజ్వల ఘట్టం

– టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అయోధ్య రామమం దిరంలో కొలువుదీరిన బాల రాముడికి కాశ్మీర్ నుండికన్యాకుమారివరకు భారత జాతి ఒక్కతా టిపైకి వచ్చి పులకించిన వేళ కుల,మత,ప్రాంత భావాలకు అతీతంగా అందరూ కోరుకున్న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోష దాయకమైన విషయమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం అయన నిమ్మనపల్లి సర్కిల్ నందు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎన్నో ఏళు గా కోర్టు కేసులలో నలిగి ఎంతో నిరీక్షణ తర్వాత కోర్టు తీర్పులు అను కూలంగా రావడం భారత జాతి సంతోషంతో పులకించిందన్నారు.ప్రతి ఇంటిలో శ్రీరాముని అక్షింతలు కులమతాలకు అతీతంగా పంపిణీ చేయడం జరిగిందని,పండుగ వాతావర ణంలో ఈరోజు ప్రజలు సంతోషంగా ఈ కార్యక్ర మాన్ని జరుపుకున్నా రన్నారు.వెయ్యి సంవత్సరాల క్రితం భారతదేశం మీద,హిందూ సాంప్రదా యాలు, సంస్కృతుల మీద హిందూ దేవాలయాల మీద,దేవాలయంలో ఉన్న సంపద మీద ముఖ్యంగా విదేశీయులు,తురుష్కులు, మహ మ్మదీయులు ,తుగ్లక్,గజినీల దండయాత్రలతో పాటు చరిత్రలో అనేక సంవత్సరాల పాటు భారత దేశంలోని హిందువుల రాజ్యాలపైన దేవాల యాలపైన దాడి చేసి విలువైన వస్తువులు, బంగారు,వజ్రాలు దోచుకుని పోవడమే కాకుండా హిందూ దేవాల యాలను నేలమట్టం చేశారని గుర్తు చేశారు.1528 బాబర్ చక్రవర్తి దేవాల యాన్ని కూల్చివేసి బాబ్రీ మసీదును నిర్మించారని అక్కడ మసీదులో కొంత భాగంలో శ్రీరాముని విగ్రహము కనపడటంతో అప్పటినుండి హిందువు లకు ముస్లింలకు బాబ్రీ మసీదుపైన ఆధిపత్య పోరు నడిచిందన్నారు.అయితేవిదేశీ దాడులను ఎదుర్కొని దీటుగా నిలిచిన ఘనత హైందవ ధర్మానికి దక్కుతుందన్నారు.ఆ క్రమంలో కరసేవకులు బాబ్రీ మసీదును నేలమట్టం చేయడం,ఎన్నో కోర్టు తీర్పుల తర్వాత ఐదు వందల సంవత్సరాలుగా ఎదురు చూసిన కళ నేడు నెరవేరడం భారతీయుల అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు, రామ్మూర్తి,ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు షాజహాన్ బాషా తనయుడు యువ నాయకులు జునైద్ అక్బరీ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి జునైద్ అక్బరీకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు కట్టా దొరస్వామి నాయుడు,నాదెళ్ల విద్యాసాగర్, నాగూర్ వలి,గంగారపు నవీన్ చౌదరి,బాలు స్వామి,షంషీర్,నాదేళ్ల శివన్న తదితరులు మాట్లా డుతూ మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రత్యేక ముద్రవేశారన్నారు.నియోజకవర్గపు ప్రజలతో ఆయనది విడదీయరాని అనుబంధమని కొనియా డారు.ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఆయన తనయుడు ప్రజలతో మమేకమవు తున్నారని కితాబునిచ్చారు.తన తండ్రి బాటలో నడిచి రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరో హించాలని,ప్రజల అభిమానాన్ని చూరగొనాలని,ఆ భగవంతుడు ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలుమరెన్నోజరుపుకోవాలని వారు ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలమాలి శేఖర్,వేమయ్య,గిరీష్ కుమార్,పూల కుంట్ల హరి,హసీనా,రెడ్డి బూ,శ్యామలమ్మ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ విగ్రహ ప్రతిష్ట

ఎమ్మెల్యే రాచమల్లుకు ఘన సన్మానం..



**రాజుపాళెంమేజర్ న్యూస్ :** అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట విశిష్టతను పురస్కరిం చుకొని పొట్టిపాడు గ్రామంలో కూడా సోమవారం రాముల వారి విగ్రహ ప్రతిష్టను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు ప్రత్యేక పూజలు హెూమాలు అనంతరం ధ్వజ స్తంభం, కలశ ప్రతిష్ట, సీతా సమేత శ్రీరాముల స్వామి లక్ష్మణుడు ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ట చేశారు. ఎంతో సందడిగా ఈ కార్యక్రమం జరిగిందిఈ ప్రతిష్ట మహోత్సవంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఇదివరకే ఎమ్మెల్యే రాచమల్లు ఆయన సొంత నిధులు ఆలయ నిర్మాణానికి రూ 5,00,000 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జరిగినపూజాకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు గుద్దేటి రాజారాం రెడ్డి ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి చిన్నశెట్టిపల్లెశివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు



# అంగన్వాడీల వేతనాలు పెంచమంటే అక్రమ అరెస్ట్ లు ఏంటీ

టిడిపి కడప ఇంచార్జి మాధవి..



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి పోలీసుస్టేషన్ లో నిర్బందిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి, కడప టిడిపి పార్టీ కార్యాలయం నందు ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళలు అని చూడకుండా అంగన్వాడీల పై కఠిన చర్యలు తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా మరింత జఠిలం చేసేలాగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 41వ రోజుల నుండి అంగన్వాడీ కార్మికులు సమ్మె చేస్తుంటే జగన్ ప్రభుత్వం నిమ్మకునిరేతిన్నటు వ్యవహరిస్తున్నారు. జగన్ ప్రభుత్వం అనేకం కాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు, జగన్ ప్రభుత్వం వేతనాలు పెంచుతాం అంటూ హామీలు ఇచ్చి ఇప్పుడు నోటీసులు, ఏస్మ లాంటి దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు, రాష్ట్రంలో అంగన్వాడీ యూనియన్ల రాష్ట్ర నాయకత్వాలు నిరవధిక దీక్షకు సైతం కూర్చొని ఉన్నారని వారి ఆరోగ్యాలు దృష్టిలో పెట్టుకొని వారి యొక్క డిమాండ్లు పరిష్కరించి సమ్మెను పరిష్కరించవలసిందిగా కోరారు. గ్రామాలలో తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం ఎంతో కష్టపడి సేవలందిస్తున్న అంగన్వాడీలకు జగన్మోహన్ రెడ్డి ఈ రకంగా వీదుల్లోకి నెట్టడం సరికాదని అన్నారు.. ఏదిఏమైనా తెలుగుదేశం ప్రభుత్వం వస్తె అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్క రిస్తం అని తెలిపారు, అంగన్వాడీ కార్మికులకు అండగా ఉంటాం అని అన్నారు..

# అజాద్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం

– హాజరైన రాజంపేట రైతు కార్య నిర్వాహక కార్యదర్శి.ఒంటికొండ వెంకటేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం,చిత్తూరు బస్టాండులో అజాద్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగిందని రాజం పేట రైతు కార్య నిర్వాహక కార్యదర్శి ఒంటి కొండ వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఒంటి కొండ వెంక టేష్ మాట్లాడుతూ ఈ రోజు భారతదేశ ప్రజల నిరీక్షణకు తెరపడి బాల రాముడి ఆలయం భక్తులకు అందు బాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు.హైందవ సంస్కృతిలో వున్న ఆధ్యాత్మిక విలువలను రామ భక్తులు చాటడం జరిగిందని గుర్తుచేశారు.అయోధ్యలో బాల రాముడు ప్రాణప్రతిష్ట జరిగినవేళదేశవ్యాప్తంగాప్రజల్లో ఆనందం,దైవభక్తి వెల్లి విరిసింద న్నారు.ఐదు శతాబ్దాల భారతీయుల కల అయోధ్య శ్రీరామ మందిరం నిర్మాణమని గుర్తు చేశారు.శ్రీరాముడిఆశీస్సులుప్రజలందరికీఎల్లవేళలా ఉండాలని ప్రార్థిం చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాజు,ఆటో డ్రైవర్లు హరిదాసు, సూరి,శ్రీనివాసులు,కుమార్,హరికుమార్,గోవిందు,గంగాధర్,కిషోర్,ప్రభాకర్ రావు,బాలాజీ,ఎటిఎం బాబు,మధుసూధన్ రావు,ప్రవీన్ రావు పాల్గొన్నారు.

# నబి కోటలో కడప ఎడ్యుకేషన్ క్యాంప్..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప నగరం రవీంద్ర నగర్ ఏరియా లో ఉన్నగుల్ ఖాన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నబి కోట నందు చదువు దాని ప్రాముఖ్యత విద్యార్థిని విద్యార్థినిలకు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు కడప ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహించారు. గుల్షాన్ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదవాలి. చదువు మరియు దాని నాణ్యత వాటి ఉపయోగాలు ప్రతి సబ్జెక్టులో నైపుణ్యత సాధించడానికి అహర్నిశికృషిచేయాలని అన్నారు, విద్యార్థి విద్యార్థులకు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఏ జాబ్ అహ్మద్, ఉపాధ్యక్షుడు కరీముల్లా ఖాన్, కార్యదర్శి అలీమ్ అసద్, సహాయ కార్యదర్శి అన్వర్‌హుస్సేన్, కమిటీ సలహాదారులు బాబా ఫక్రుద్దీన్, సాహెబ్ ఫర్హాతుల్లా, హింది పండిట్ టీచర్ మహమ్మద్ అలీ ఖాన్, అడ్వకేట్ అన్సర్ అలీ ఖాన్, యూనస్, కమిటీ మెంబర్స్ తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు..



# అర్జీల పట్ల వెంటనే స్పందించి సంతృప్తి సమాధానం అందించాలి

జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు..



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు వెంటనే స్పందించి అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు తోపాటు, జేసీ గణేష్ కుమార్ గణేష్ కుమార్, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, డిఆర్ డీఏ పి డి, ఆనంద్ నాయక్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యుష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలలో చక్రయపేట మండలం, మారేళ్ళమడక గ్రామాయనికి చెందిన బొజ్జ శ్రీదేవి మారేళ్ళమడక గ్రామ పొలంలో రోడ్డు విస్తరణకు భూమిని తీసుకున్నారని నష్టపరిహారం చెల్లించాలని అభ్యర్థించారు. కడప సాయిపేట కు చెందిన సి. తులసమ్మ ఇంటి స్థలం మంజూరు చేయాలని, జమ్మలమడుగు మండల కేంద్రానికి చెందిన ఏస్. చలమయ్య తన అన్న తనకు తీయకుండా భూమిని తన పేరుపై ఆన్లైన్ చేసుకున్నారని అన్నదమ్ముల భాగములు పంచాలని, మైదుకూరు వినాయక నగర్ కు చెందిన ఎస్. లక్ష్మీ దేవి పొదుపు సంఘం లో 2021 వరకు డబ్బులు కట్టనని తిరిగి తనకు ఇవ్వాలని, అలాగే పింఛన్ కూడా ఇప్పించాలని స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు...



# రామాలయం నిర్మాణానికి అత్యంత వైభవంగా భూమిపూజ

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పుంగనూరు మండలం,శ్రీరామపురం సమీపంలోని సుబ్బారెడ్డి చెరువుకట్టపై రామాలయం నిర్మాణానికి సోమవారం భూమిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు.కాగా అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరిగిన నేపథ్యంలో బోడేవారిపల్లె, అరవవాండ్లపల్లె, చంద్రమాకులపల్లె గ్రామాలకు చెందిన ప్రజలు చెరువుకట్టపై రామాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా కట్ట ప్రాంతాన్ని చదును చేసి, రాతిబొమ్మలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఆలయాన్ని నిర్మిస్తామన్నారు.అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టతో ప్రజల్లో చైతన్యంవచ్చిందన్నారు.దీంతోరామాలయంనిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రామాలయం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని,రాముడు చూపిన ధర్మ మార్గం ప్రజలను సన్మార్గంలో నడిపిస్తుందని వెల్లడించారు.అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం జరిగిన అద్భుతమైన రోజున ఇక్కడ రామాలయానికి భూమి పూజ నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీరాములు,టి.కృష్ణమ నాయుడు,ప్రేమ్ కుమార్,ప్రభాకర్ రెడ్డి,వెంకట్రమణ, శంకరనారాయణ,పూల శంకర,రెడ్డెప్ప,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డి దిగజాడ రాజకీయాలు మానుకోవాలి

– అంగన్వాడీల టర్మినేషన్ ప్రకటన విరమించుకోవాలి – అంగన్వాడీలను ఉద్యోగం నుండి తొలగిస్తే రాష్ట్రం అగ్నిగుండమే

– సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ హెచ్చరిక..

**కమలాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 42 రోజులుగా రాజ్యాంగబద్ధంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీల పైన రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేయడం సరైనది కాదని అంగన్వాడీలను ఉద్యోగం నుండి టర్మినేట్ చేస్తున్నామని ఒక ఐఏఎస్ అధికారిగా ఉండి జవహర్ రెడ్డి ప్రకటించడం దుర్మార్గమని సీఎం తన వైఖరి మార్చుకోకపోతే రాష్ట్రంలో వాతావరణం వేడెక్కుతుందని అందుకు జగన్మోహన్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ హెచ్చరించారు, సోమవారం కమలాపురంలోని విలేకరుల తాను మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమ్మె హక్కును కాదనడానికి ఎవరికి హక్కు ఉందని సమ్మె లేకపోవడానికి మూడు నెలలు ముందుగానే న్యాయమైన సమస్యల పైన స్పందించాలంటూ నోటీసులు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో గత నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా 1,06,000 మంది అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు సమ్మె చేస్తుంటే పరిష్కారం వైపు ప్రయాణం చేయాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన మంత్రులతో తన సలహాదారులతో వ్యక్తిగత కార్యదర్శులతో ప్రకటనలు ఇస్తూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పైన ఎస్మా ప్రయోగించడం ఇప్పుడు తిరిగి ఉద్యోగం నుండిటర్మేట్ చేస్తామని ప్రకటించడం సిగ్గుమాలిన చర్య అని రాష్ట్రవ్యాప్తంగా 10,6,000 మంది ఉద్యోగులను తీయడం అంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనన్నారు, 12 డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించి జీవోల రూపంలో ఇవ్వమని అడిగితే ఇవ్వడానికి ఆలోచన చేయలేని రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీలను




టర్మేట్ చేస్తామని ప్రకటించడం ఎంతవరకు సభాంజసం అని అన్నారు, అంగన్వాడీలను ఉద్యోగం నుండి తొలగిస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని ఆయన హెచ్చరించారు, తక్షణం రాష్ట్రముఖ్యమంత్రితనవ్యవహార శైలి మార్చుకోవాలని అంగన్వాడీలను టర్మినేట్ చేస్తామని ప్రకటన విరమించుకోవాలని అరెస్టు చేసిన వారిని బేషరతుగావిడుదలచేయాలని ప్రభుత్వం ఇటువంటి దుందుడుగు చర్యలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు, తక్షణం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారి సమ్మెను విరమింప చేసేలా చూడాలని అన్నారు..